RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,
సంపుటి: 16 | సంచిక : 58 | ఆదివారం 14. 6. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

## ప్రాణాలను పణంగా పెట్టి 'వర్క్ ఫ్రమ్ బైక్' వద్దు

- రోడ్లపై ప్రయాణిస్తూ బైక్‌లపై ల్యాప్‌టాప్‌లు వాడుతూ 'వర్క్ ఫ్రమ్ బైక్' చేయడం ప్రాణాంతమని వైరల్ వీడియోపై సీపీ సజ్జనార్ ఎక్స్ వేదికగా ఫైర్
- ప్రమాదకరమైన విన్యాసాలకు పాల్పడటం ముమ్మాటికీ బాధ్యతారాహిత్యమే
- మీ కోసం ఇంట్లో కుటుంబ సభ్యులు ఎదురుచూస్తుంటారు



## టెన్త్ విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు

- కరీంనగర్ లోక్‌సభ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల టెన్త్ విద్యార్థులందరికీ 'మోదీ గిఫ్ట్'
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- కనీసం పరీక్ష ఫీజు కట్టడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితులను తాను చూశాను



# అమ్ముడుపోయే పార్టీగా కాంగ్రెస్..

## బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



- షబ్బీర్ అలీ సాబ్ నిజాయితీగా చెప్పిండు
- ఆనాడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిరూ.50 కోట్లకు పీసీసీ అధ్యక్ష పదవి అమ్ముకుంటురని చెప్పారు
- ఇప్పుడు ముఖ్యమంత్రి పదవిని అమ్ముకున్నడు కాబట్టే రాహుల్ గాంధీ కూడా ఏమీ చేయలేని అసక్తతలో ఉన్నడు
- మీనాక్షి నటరాజన్ ఆమె నిజాయితీగా ఉంటే రేవంత్ రెడ్డితో పాపం ఆమెకు ఏదో పంచాయతీ పడ్డది.
- హైడ్రా, మూసీ పేరు మీద గరీబోళ్ల ఇండ్లను నాశనం చేస్తున్నవ్
- సొంతపార్టీ వాళ్లకే న్యాయం చేయనోడు రాష్ట్రానికి న్యాయం చేస్తడా

# భారీ వర్షాలు.. అప్రమత్తంగా ఉండాలి

## తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి

- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ
- రాబాద్ క్యూర్ పరిధిలో హైఅలర్ట్‌గా ఉండాలి
- పోలీసు, ట్రాఫిక్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పని చేయాలి
- హైడ్రా, విద్యుత్, వాటర్ బోర్డు, సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలి
- సీఎస్, డీజీపీ, క్యూర్ స్పెషల్ సీఎస్‌లతో సమీక్షించి నగరవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా సత్వర చర్యలు చేపట్టాలి



### పోలీసులు హైఅలర్ట్‌లో ఉండాలి: డీజీపీ



హైదరాబాద్‌లోని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో డీజీపీ సీవీ ఆనంద్ పర్యటించారు. మల్కంపేట చెరువు, టోలిచౌకీల్లో పరిస్థితిని పరిశీలించారు. సైబరాబాద్ సీపీ రమేష్‌తో కలిసి నీటమునిగిన ప్రాంతాలు, ట్రాఫిక్ పరిస్థితులను సమీక్షించారు. కీలక జంక్షన్లలో అదనపు పోలీసు సిబ్బందిని మోహరించాలన్నారు. హైదరాబాద్‌తో పాటు వర్ష ప్రభావిత జిల్లాల పోలీసు అధికారులు హైఅలర్ట్‌లో ఉండాలని ఆదేశించారు.

## హెల్త్ కేర్ ఇన్నోవేషన్స్ సెంటర్‌గా హైదరాబాద్

- రాబోయే ముప్పును ముందే అంచనా వేసే స్థాయికి వైద్య రంగం
- ఏఐ ఎప్పటికీ వైద్యుడికి ప్రత్యామ్నాయం కాదు
- ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఏఐ ఇన్ హెల్త్ కేర్ పాల్గొన్నరాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ
- ఆరోగ్య సవాళ్లకు సరికొత్త పరిష్కారాలు, ఆవిష్కరణలు



## వైమానిక స్థావరంలో కూలి ఐదుగురి మృతి

- అస్సాంలోని జోర్హాట్ వైమానిక స్థావరంలో విమాన ప్రమాదం
- వాయుసేనకు చెందిన ఐదుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని ఐఏఎఫ్ అధికారులు వెల్లడి
- రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ దిగ్భ్రాంతి



## మంత్రి తుమ్మల స్టేట్‌మెంట్ రికార్డు



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గతంలో ట్యాపింగ్‌కు గురైన వాటిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నంబర్ కూడా ఉండటంతో.. ఆయన స్టేట్‌మెంట్‌ను సిట్ రికార్డు చేసింది. 2023 ఎన్నికల సమయంలో తుమ్మల ఫోన్ ట్యాప్ అయినట్లు పోలీసులు తెలిపారు. మంత్రి ఇంటికెళ్లి.. ఆయన వినియోగించిన నంబర్ చూపి వివరాలు, స్టేట్‌మెంట్ నమోదు చేసుకున్నారు. మరోవైపు.. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎంపీ అనిల్ కుమార్, మాజీ ఎంపీ అంజన్ కుమార్‌లకు సిట్ నోటీసులు జారీ చేసింది. ఈ ఇద్దరూ సిట్ విచారణకు హాజరుకానున్నారు.

## షబ్బీర్ అలీకి షోకాజ్ నోటీసులు ఇచ్చాం: టీపీసీసీ చీఫ్

హైదరాబాద్: మహిళలను చులకన చేస్తూ సీనియర్ నేత షబ్బీర్ అలీ మాట్లాడటం విచారకరమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ వ్యవహారంలో ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. ఏడాది క్రితం మాట్లాడిన ఆడియో బయటకు వచ్చిందన్నారు. తన ఆస్తులు, వ్యక్తిత్వం ఏంటో నిజామాబాద్ ప్రజలకు తెలుసన్నారు. మీనాక్షీ నటరాజన్ విషయంలో భాజపా తీరు అప్రజాస్వామికమని విమర్శించారు. "మనది ప్రజాస్వామ్య దేశమా? నియంత దేశమా? మీనాక్షీ నటరాజన్‌కు ఆ కేసుకు అసలు సంబంధమే లేదు. ఆమెపై ఎఫ్ఐఆర్, కేసు నమోదు కాలేదు. కేవలం నోటీసు మాత్రమే వచ్చింది. రాజ్యసభలో బలం పెంచుకోవాలని భాజపా కుట్ర చేసింది. ఓటు చోరీతోపాటు.. ఇప్పుడు సీటు చోరీ చేసింది" అని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు.






## మైనర్లపై జరుగుతున్న దాడులపై రేవంత్ రెడ్డి స్పందించాలి

- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్
- ఖమ్మంలో 12 ఏళ్ల చిన్నారిపై అత్యాచారం ఘటనలో నిందితుడిని ఉరి తీయాలి
- నిమ్స్ లో చికిత్స పొందుతున్న చిన్నారిని ఇవాళ కవిత పరామర్శ

## మంత్రి జూపల్లి కి ఘన స్వాగతం పలికిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్



**బోథ్, జూన్ 13 (తెలంగాణా వాణి ప్రతినిధి)**
ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వస్తున సందర్భంగా నేరడిగొండ టోల్ ప్లాజా దగ్గర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావుకు ఘన స్వాగతం పలికి శాలువ తో సన్మాన చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ ఆయన వెంట రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్,దర్భ సర్పంచ్ సీతారాం,మర్లపెల్లి ఉప సర్పంచ్ రమేష్,సాయన్న, సద్దాం,మొగులనా,పోతారెడ్డి,చందు,జలపతి నాయకులు కార్యకర్తలు పాల్గొనారు

## మోహన్ భగవత్ రైలుపై రాళ్ల దాడి

### దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని మోహన్‌రావు పాటిల్ డిమాండ్

**నిర్మల్ - భైంసా: జూన్ 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్‌చాలక్ మోహన్ భగవత్ ప్రయాణిస్తున్న స్వర్ణ శతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైలుపై ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజాబాద్ సమీపంలో జరిగిన రాళ్ల దాడిని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు, ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పాటిల్ తీవ్రంగా ఖండించారు. దేశంలో విశిష్ట సామాజిక నాయకుడిగా సేవలం దిస్తున్న మోహన్ భగవత్ భద్రతకు ముప్పు కలిగించే విధంగా ఈ ఘటన జరగడం ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. ఈ దాడిలో మోహన్ భగవత్‌కు ఎలాంటి ప్రమాదం జరగకపోవడం సంతోషకర విషయమని అన్నారు. ఘటనకు బాధ్యులైన వారిని,దాడి వెనుక ఉన్న కుట్ర దారులను గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. భవిష్య త్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రైల్వే భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశ సమైక్యత,సామాజిక సామరస్యాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తున్న నాయకులపై దాడులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మోహన్‌రావు పాటిల్ పేర్కొ న్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని స్పష్టం చేశారు.

## శనగ రైతులకు రూ. 69.06 కోట్ల చెల్లింపులు పూర్తి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, జూన్ : 13 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**



జిల్లాలో యాసంగి సీజన్ 2025-26 కు గాను మార్క్ ఫెడ్ ద్వారా మద్దతు ధరకు శనగ పంటను విక్రయించిన రైతులకు నిధుల చెల్లింపులు వేగంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, జిల్లా వ్యవసాయ శాఖ నివేదికను అనుసరించి జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మొత్తం 10 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి శనగల సేకరణ చేపట్టామన్నారు. జిల్లాలోని 5,813 మంది రైతుల నుండి క్వింటాళ్‌కు రూ. 5,875/- మద్దతు ధర చొప్పున, మొత్తం 1.18 లక్షల క్వింటాళ్ల శనగలను కొనుగోలు చేశామని, వీటి మొత్తం విలువ రూ. 69.33 కోట్లు అని ఆయన వివరించారు. ఈ కొనుగోళ్లకు సంబంధించి నిధులను విడతల వారీగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా మొదటి విడత కింద రూ. 64.12 కోట్లను మార్క్ ఫెడ్ ప్రధాన కార్యాలయం నుండి జిల్లా కార్యాలయానికి విడుదల చేయగా, ఆ మొత్తాన్ని ఆర్.టి.జి.ఎస్, నెఫ్ట్ ద్వారా నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి విడుదల కావాల్సిన మిగిలిన బకాయిల్లో రూ. 5.19 కోట్లు (12.06. 2026 న) మార్క్ ఫెడ్ ప్రధాన కార్యాలయం నుండి జిల్లా కార్యాలయానికి చేరాయని, ఈ నిధులను (13.06.2026 న) రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం నుండి ఇంకా రావాల్సిన మిగిలిన రూ. 2.67 లక్షల స్వల్ప బకాయిలు సైతం త్వరలోనే విడుదలవుతాయని, అవి అందిన వెంటనే లబ్ధిదారులైన రైతులకు చెల్లింపులు జరుపుతామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని శనగ రైతులందరూ ఈ విషయాన్ని గమనించాలని ఆయన ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## మంత్రి జూపల్లి కృష్ణారావుకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్, జూన్ 13(తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలో శనివారం నిర్వహించిన పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అటవీ శాఖ వసతి గృహంలో పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ దేవీదాస్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులు మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో సమావేశమై జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎల్లారెడ్డి ఏ ఎంసీ చైర్మన్ రజిత

**ఎల్లారెడ్డి జూన్ 13 తెలంగాణ వాణి ప్రతినిధి**



ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో నీ నాగిరెడ్డి పేట్ మండలం మెల్లకుంట తండా లో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాంరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాండూరు సొసైటీ చైర్మన్ ఆకిడి రంగారెడ్డి, హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, సర్పంచ్ బాల్య నాయక్, ఉప సర్పంచ్ రామావత్ వసురాం, మాజీ సర్పంచ్ కేస్లి వసురాం, వర్జనాయక్ డైరెక్టర్లు హనుమ నాయక్, కిషన్, బన్సీ, వివిధ గ్రామాల డైరెక్టర్లు నాయకులు రైతులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# అభివృద్ధి--సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: భట్టి విక్రమార్క

- గూడెం ఆలయ అభివృద్ధికి రూ.70 కోట్లుతో శంకుస్థాపన
- గోదావరి పుష్కరాలకు భారీగా నిధులు కేటాయింపు
- ఆధ్యాత్మిక-విద్య వైద్యం అభివృద్ధిపై ప్రణాళిక





**మంచిర్యాల, జూన్ 13 (తెలంగాణ వాణి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అన్ని రంగాల అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పనిచేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెంలో ఉన్న శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులకు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర షెడ్యూల్ తెగలు, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, స్థానిక ఎమ్మెల్యేలు, మేయర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి రూ.2,216 కోట్లతో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. గూడెం దేవాలయ అభివృద్ధికి ప్రజల ఆకాంక్ష మేరకు రూ.70 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి ఆమోదంతో కేవలం 37 రోజుల వ్యవధిలోనే పనులు ప్రారంభించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. అలాగే రాబోయే గోదావరి పుష్కరాల దృష్ట్యా పుష్కర ఘాట్లు, మౌలిక వసతుల కోసం రూ.1,000 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు రూ.802 కోట్లతో ఆధ్యాత్మిక కారిడార్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. రైతు సంక్షేమం కోసం గూడెం గుట్ట పరిధిలో రూ.74 కోట్ల అంచనా వ్యయంతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు భూమిపూజ చేసినట్లు తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. మంచిర్యాల నియోజకవర్గంలో విద్య, వైద్యం, వ్యవసాయం, ఆధ్యాత్మిక రంగాల అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు చేస్తున్న కృషిని అభినందించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ దేవాదాయ శాఖ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని, గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక నిధులు కేటాయించినట్లు తెలిపారు. మంచిర్యాల ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా నియోజకవర్గంలో పంటలకు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలతో పాటు మంచిర్యాల పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, నగరాభివృద్ధి నిధులు, దేవాలయ పునర్నిర్మాణం, మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల కింద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

## తెలంగాణ రాష్ట్రంలోనే జాబ్ ఫ్రాడ్ పేరుతో మోసం చేసిన మహిళ అరెస్ట్.

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, జూన్ : 13 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**



సుజాత ఠాకూర్, హైదరాబాద్. చెందిన ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలలో ఏజెంట్ల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలలో ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని వందల మంది అభ్యర్థులను మోసం చేసిన ముఠా సభ్యులలో ఒకరైన సుజాత ఠాకూర్ ను అరెస్టు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఈ ముఠా సభ్యులపై 20 కేసులకు పైగా నమోదు అయినట్లు తెలిపారు. ఈ ముఠా లోని ప్రధాన నిందితులను ఈ సంవత్సరం జనవరి 10న అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని, మిగిలిన నిందితులలో ఒకరైన సుజాత ఠాకూర్ ను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నిందితులు 2023 సంవత్సరంలో అనంత ఈ సొల్యూషన్స్ మరియు విద్యాదాన్ ఆర్గనైజేషన్ అనే సొసైటీ ద్వారా విద్యాంజలి 2.0 స్కీం డబ్బులు దుర్వినియోగం చేయాలని కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే సి ఎస్ ఆర్ నిధులు కాజేయాలని దురుద్దేశంతో ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని అబద్ధాలు చెప్పి నిరుద్యోగులను నమ్మబలికి నకిలీ ఉద్యోగాలను వివిధ పాఠశాలల్లో మరియు కళాశాలలో వచ్చేలా చేసినట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు. ఈ ముఠా సభ్యులు ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, మంచిర్యాల్, ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలలో ఒక్కొక్కరి వద్ద లక్ష నుండి రెండున్నర లక్షల వరకు వసూలు చేసి దాదాపు 240 అభ్యర్థులను మోసం చేయడం జరిగిందని తెలిపారు. ఈ ముఠా సభ్యులకు ఏజెంట్లుగా ఉన్నటువంటి ఆదిలాబాద్ జిల్లాలో సహకరించినటువంటి వారిపై ఇదివరకే పలు పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ప్రజల ఉద్యోగాల పేరుతో మోసం చేసే వారి మాటలను నమ్మవద్దని అప్రమత్తంగా వ్యవహరించాలని డబ్బులతో ప్రభుత్వ ఉద్యోగాలు రావని పరీక్షల ద్వారా ఉద్యోగాలను సాధించాలని తెలిపారు. నిరుద్యోగులను మోసం చేసే వారిపై, ఉద్యోగాల పేరుతో మోసం చేసే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని, నిందితులను ఎట్టి పరిస్థితులను విడిచి పెట్టేది లేదని హెచ్చరించారు.



## మావల పీహెచ్‌సి భవనం ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఆదిలాబాద్, జూన్ : 13 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
మావల మండల కేంద్రం బట్టిసావర్గాం గ్రామంలో రూ.1.43 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ఆదిలాబాదు పార్లమెంటు సభ్యులు గోడం నగేష్, స్థానిక శాసన సభ్యులు పాయల శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా లతో కలిసి జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సాధన, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య శాఖ సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ స్కూళ్లు వద్దు.. అంగన్వాడీలే ముద్దు: తల్లుల డిమాండ్



**చర్ల, జూన్ 13 న్యూస్:**
కేంద్ర ప్రభుత్వం ప్రీ ప్రైమరీ స్కూళ్ల పేరుతో అంగన్వాడీ వ్యవస్థను బలహీనపరచకుండా, ఇప్పటికే సమర్థవంతంగా పనిచేస్తున్న అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేయాలని కొత్తపల్లి గ్రామానికి చెందిన తల్లులు డిమాండ్ చేశారు. చర్ల మండలంలోని కొత్తపల్లి అంగన్వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన తల్లుల సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఈ సమావేశానికి కొత్తపల్లి సర్పంచ్ నాగలక్ష్మి, సీఐటీయూ అంగన్వాడీ యూనియన్ నాయకురాలు రాధాకుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. "ప్రీ ప్రైమరీ స్కూళ్లు వద్దు.. అంగన్వాడీలే ముద్దు" అనే నినాదంతో తల్లులు పెద్ద ఎత్తున పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. చిన్నారులకు అవసరమైన పౌష్టికాహారం, ఆటపాటలతో కూడిన ప్రాథమిక విద్య, ఆరోగ్య పరిరక్షణతో పాటు తల్లులకు అవసరమైన అవగాహన కార్యక్రమాలు అంగన్వాడీల ద్వారానే సమర్థవంతంగా అందుతున్నాయని వారు పేర్కొన్నారు. ప్రీ ప్రైమరీ స్కూళ్ల పేరుతో కొత్త వ్యవస్థను ప్రవేశపెట్టడం వల్ల అంగన్వాడీల ప్రాధాన్యం తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించి అంగన్వాడీ వ్యవస్థను కొనసాగించడంతో పాటు మరింత బలోపేతం చేయాలని సమావేశం కోరింది. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు విజయశీల, మండల సెక్టార్ బాధ్యులు కమల మనోహరి, నాగమణి, త్రివేణి, చిలకమ్మ, సుగుణ, సావిత్రి, భద్రమ్మ, రాధ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, పిల్లల తల్లులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధితో పేదలకు అండ

### 135 మంది లబ్ధిదారులకు రూ.28.29 లక్షల చెక్కుల పంపిణీ



**నిర్మల్ - భైంసా: జూన్ 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు. భైంసాలోని ఎస్.ఎస్. జిన్నింగ్ ఇండస్ట్రీస్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో 135 మంది లబ్ధిదారులకు రూ.28,29,600 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పేద ప్రజలకు సహాయం అందించడమే లక్ష్యంగా తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం అర్హులైన వారికి త్వరితగతిన చెక్కులు అందజేస్తున్నామని చెప్పారు. ముధోల్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా గత రెండున్నర సంవత్సరాల్లో వేలాది మంది లబ్ధిదారులకు కోట్లాది రూపాయల సహాయాన్ని అందించినట్లు వెల్లడించారు. పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. విద్య, వైద్యం,సాగునీటి రంగాల అభివృద్ధే తన ధ్యేయమని, అందుకు అనుగుణంగా నియోజకవర్గానికి భారీగా నిధులు తీసుకువస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,సర్పంచ్‌లు, మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ తెల్లాపూర్‌కు మరో ఘన విజయం.. బాసర IIITకు 9 మంది విద్యార్థినుల ఎంపిక

**తెల్లాపూర్ - జూన్ 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రభుత్వ విద్యలో మరోసారి జడ్పీహెచ్ఎస్ తెల్లాపూర్ తన సత్తా చాటింది. 2026--27 విద్యా సంవత్సరానికి నిర్వహించిన బాసర ట్రిపుల్ ఐటీ (IIIT) ప్రవేశాల్లో పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థినులు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.
ఎంపికైన విద్యార్థినులు జి. హర్షిని, ఎం. ఇందు, కె. భార్గవి, ఐ. వైష్ణవి, డి. రష్మిత, డి. కల్పన, కె. తనుశ్రీ, వై. నిఖిత, సృజనశ్రీ. విద్యార్థినుల ఈ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ భాస్కర్ మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినులను అభినందిస్తూ, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్నందుకు ఈ ఫలితాలు నిదర్శనమని పేర్కొన్నారు.




## కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్..

చిట్యాల : మండలంలోని చల్లగరిగ గ్రామంలో సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో, ఎస్ఐ పోచంపల్లి సతీష్ నేతృత్వంలో పోలీసులు శనివారం ఉదయం ముమ్మరంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమంగా గుడుంబా, నిషేధిత పదార్థాలను విక్రయిస్తున్న కెతిరి సదయ్య, శ్రీపతి బిక్షపతి, బామర్ హీరాసింగ్‌ల పై కేసులు నమోదు చేశారు. గ్రామంలో 10 లీటర్ల తయారుచేసిన గుడుంబాతో పాటు, సుమారు 300 లీటర్ల గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన పానకం (బెల్లం ఊట)ను పోలీసులు గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేశారు. సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి, ఆయా వాహనదారులకు జరిమానాలు విధించారు.
అనంతరం సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా బాధితులైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని చేయాలని సూచించారు

### భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటమే మార్గం: కొల్లూరి భరత్, ఈశ్వర్ ప్రసాద్

**తెల్లాపూర్ జూన్ 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



తెల్లాపూర్ తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో గద్దర్ సర్కిల్‌లో భవన నిర్మాణ కార్మికుల బహిరంగ సభ ఘనంగా నిర్వహించారు. ఈ సభకు మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్, స్పోక్స్ పర్సన్ ఈశ్వర్ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికులకు అందుబాటులో ఉండేలా ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవాలంటే అందరూ ఒకే సంఘంగా రిజిస్టర్ అయి ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కులు, సంక్షేమ పథకాల అమలు, ప్రమాద బీమా, కూలీ రేట్ల పెంపు వంటి అంశాల్లో సంఘటిత పోరాటం ద్వారానే ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మల్లె సుబ్బారావు, ఉపాధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శివకృష్ణ తమిశెట్టి, వెంకటరావు, సాంబయ్య, యనమల మాధవ, పాలడుగు మాధవ, నత్త నాగరాజు, యేసయ్య, శివ నాగరాజుతో పాటు తదితర భవన నిర్మాణ కార్మిక సోదరులు, తాపీ మేస్త్రీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనంతారం గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా సర్పంచ్ కొరసా రమేష్

**జూలూరుపాడు: జూన్ 13 ( తెలంగాణ వాణి ప్రతినిధి):**



మండలం అనంతారం గ్రామపంచాయతీ సర్పంచ్ కొరసా రమేష్ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా అనంతారం గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, గ్రామంలో సైడ్ డ్రైనేజీల నిర్మాణం, పారిశుద్ధ్య పనుల మెరుగుదల, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన సమస్యల పరిష్కారం, వీధి విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోటు లేకుండా చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో అనంతారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ కొరసా రమేష్ స్పష్టం చేశారు.

## గ్రామపంచాయతీ భవనం లేక ప్రజలు ఇబ్బందులు

### ఐటిడిఎ నిధులు విడుదల చేయాలీ



**జూలూరుపాడు: జూన్ 13 ( తెలంగాణ వాణి ప్రతినిధి):**
మండలంలోని నల్లగల్లబోడు గ్రామంలో గ్రామపంచాయతీ భవనం లేకపోవడంతో గ్రామ ప్రజలు, అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉప సర్పంచ్ కల్తీ ప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరై పనులు ప్రారంభమైనప్పటికీ, నిధుల కొరత కారణంగా నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయని చెప్పారు. దీంతో గ్రామానికి సంబంధించిన పరిపాలనా సేవల నిర్వహణలో ఆటంకాలు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామపంచాయతీ కార్యాలయం లేకపోవడంతో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, వివిధ ధ్రువపత్రాలు పొందడం, పన్నులు చెల్లించడం, ఇతర ప్రభుత్వ సేవలను వినియోగించుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు తెలిపారు. మరోవైపు, తగిన కార్యాలయ వసతులు లేకపోవడం వల్ల అధికారులు కూడా విధుల నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, నిలిచిపోయిన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను పునఃప్రారంభించేందుకు అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయాలని నల్లగల్లబోడు గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీకి కంకణ బద్ధులమై పనిచేస్తాం

### - మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన బోయ దేవేందర్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి.

**చౌటుప్పల్, జూన్ 13 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**





మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్యతో కలిసి చౌటుప్పల్ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన బోయ దేవేందర్, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన కాసర్ల శ్రీనివాస్ రెడ్డిలు హైదరాబాదులోని నివాసంలో శనివారం కలిశారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా బోయ దేవేందర్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ తమకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి కంకణ బద్ధులమై పనిచేస్తామన్నారు. పార్టీ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో లలితసహస్రనామ పారాయణం

### ఆర్యవైశ్య మహిళ మణులచే వాయినాలు, ఒడిబియ్యం కార్యక్రమం.



**చౌటుప్పల్, జూన్ 13 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ఆవరణ లో శనివారం స్థానిక ఆర్యవైశ్య మహిళ మణులచే పురుషోత్తమ(అధిక)మాసం సందర్భంగా స్వామి వారికి మరియు అమ్మ వారికి అధిక మాస వాయినాలు అందించి ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు .అలాగే సామూహిక లలితసహస్రనామ పారాయణం నిర్వహించారు.లోక కల్యాణం కోరకు, పాడి పంటలతో దేశం సుభిక్షంగా ఉండాలనే సంకల్పము తో ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం ఆలయ పూజారి పెద్ది క్రిష్ణ కిషోర్ శర్మ ,రోహిత్ మిశ్రా ఆధ్వర్యం లో నిర్వహించారు వుప్పల కుసుమ,దీపిక, సింగిరికొండ శైలజ, దాచేపలి నాగమని, రమాదేవి,లక్ష్మి,యమున,ప్రసన్న,తెలుకుంట్ల వసంత,బూరుగు నాగరాని,కామిశెట్టి శ్రీదేవి, సముద్రాల పుష్పమ్మ, వాణీ,వనపర్తి పావని,నీలా పద్మ,ఉష,పెద్ది స్వాతి,తదితరులు పాల్గొన్నారు.

## జువ్వాడి నర్సింగరావు ను సన్మానించిన జీవన్.

**ఇబ్రహీంపట్నం జూన్ 13 (తెలంగాణ వాణి విలేకరి)**



తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నిక అయిన టువంటి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు చైర్మన్ అయిన తర్వాత మొదటిసారి కలిసిన డబ్బా కాంగ్రెస్ యువ నాయకుడు దేశెట్టి జీవన్ జువ్వాడి భవన్ లో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీవన్ మాట్లాడుతు నిత్యం పేదల కొరకు పాటుపడే నాయకుడు కోరుట్ల నియోజక వర్గం అభివృద్దే ద్యేయంగా నిరంతరం పని చేస్తున్న మన ప్రియతమ నాయకులుజువ్వాడి నర్సింగరావు మరెన్నో ఉత్తమ పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ వారి న్యాయకత్వంలో పార్టీని విజయోత్సవం వైపు నడిపించాలని మనస్ఫూర్తిగా కోరారు.

## చౌటుప్పల్ మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా బొమ్మకంటి కిషోర్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక

**చౌటుప్పల్, జూన్ 13 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా బొమ్మకంటి కిషోర్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొయ్యలగూడెం గ్రామంలోని రెక్కల సత్తిరెడ్డి గార్డెన్లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు సుర్కంటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీని కూడా ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా మీసాల నరసింహ, ఉపాధ్యక్షులుగా జెల్ల పవన్ కుమార్, బాతరాజు ధనుంజయ్, పల్చం జయమ్మ, ప్రధాన కార్యదర్శిగా బోయ సదానందం, కార్యదర్శిగా శ్యామల చిరంజీవి, కార్యనిర్వహణ అధ్యక్షులుగా కందగట్ల సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా నిమ్మల సత్యనారాయణ, ముద్దం రమేష్ యాదవ్,



కోశాధికారిగా వలం దాసు మహేష్ గౌడ్, గౌరవ సలహాదారులుగా పిన్నింటి శ్రీనివాసరెడ్డి, ఉప్పునూతల నరసింహ, సుర్కంటి ప్రభాకర్ రెడ్డి, ఫకీరు శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులుగా బోయిని లింగస్వామి యాదవ్, గడ్డం సత్తయ్య, పెరుమాండ్ల లింగస్వామి, బక్కన్నగారి శ్రవణ్ కుమార్, సామిడి శ్రీనివాస్ రెడ్డి, సుర్కంటి అనుపు రెడ్డి, డి. రాజులను ఎన్నుకున్నారు.సమావేశంలో పలువురు ఉప సర్పంచులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, ఉప సర్పంచుల హక్కుల పరిరక్షణకు బొమ్మకంటి కిషోర్ కుమార్ సమర్థ వంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏకగ్రీవంగా మండల అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల బొమ్మకంటి కిషోర్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేస్తూ మండలంలోని అన్ని గ్రామాల ఉప సర్పంచులను సమన్వయం చేసుకుంటూ వారి సమస్యల పరిష్కారంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలువురు ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## రాంసాగర్ గ్రామంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**కొమురవెల్లి.జూన్.13(తెలంగాణ వాణి ప్రతినిధి)**
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని రాంసాగర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాం సాగర్ గ్రామ సర్పంచ్ అక్కేనపల్లి రాజ్యాలక్ష్మి మల్లారెడ్డి మరియు విగ్రహ దాత కొండు నర్సింహులు హాజరై డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాం సాగర్ గ్రామ సర్పంచ్ అక్కేనపల్లి రాజ్యాలక్ష్మి మల్లారెడ్డి మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలకు విద్య, హక్కులు మరియు సమాన అవకాశాలు కల్పించేందుకు ఆయన జీవితాంతం పోరాటం చేశారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్యను అభివృద్ధికి ఆయుధంగా భావించాలని, సమానత్వం, సోదరభావం మరియు సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత అంబేద్కర్ జీవితం నుంచి స్ఫూర్తి పొందుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడు అని వారన్నారు.ఈార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏసీ రెడ్డి మల్లారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు, మహిళలు, అభిమానులు, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమాన్ని డా. బి.ఆర్. అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు మైపాల్, గుజ్జ నర్సింహులు, మాజీ ఉప సర్పంచ్ నీరటి నర్సింహులు, గుజ్జ రాములు, గుజ్జ ఏల్లయ్య, నడిపి రాజయ్య,రాజేల్లయ్య, అక్కేనపల్లి ప్రవీణ్ రెడ్డి, సి.హెచ్.విజేందర్, రెడ్డి,చింతల కర్లాకర్,దాసరి శ్రీను,నవీన్, అఖిల్, శేఖర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు గ్రామ ప్రజలు మహిళలు, వృద్ధులు, యువకులు ,పిల్లలు, తదితరుల పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థుల అధ్యయనం

**చౌటుప్పల్, జూన్ 13 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామాన్ని అర్నిత ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ కళాశాల విద్యార్థులు శనివారం సందర్శించారు. ప్రకృతి రంగుల తో చేనేత వస్త్రాలను ఉత్పత్తి చేసే దుద్యాల శంకర్ తో కలిసి చేనేత వస్త్రాలకు రంగులు, డిజైన్లు వేసే పద్ధతిని అధ్యయనం చేశారు. పోచంపల్లి పేరుతో ఖ్యాతిగాంచిన ఇక్కత్ డిజైన్ల ప్రత్యేకతను ఆ డిజైన్లు తయారు చేసే విధానాన్ని వారు పరిశీలించారు. చేనేత కలను సంప్రదాయాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని స్థానిక చేనేత కళాకారుల ద్వారా తెలుసుకున్నారు

## చిగురుమామిడిలో తెలంగాణ పబ్లిక్ పాఠ శాల ఏర్పాటుకు స్థల పరిశీలన



**చిగురుమామిడి, జూన్ 13, ( తెలంగాణ వాణి విలేఖరి )**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా అప్ గ్రేడ్ చేస్తూ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎంపిక చేసిన సంగతి విదితమే. గతంలోనే రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ స్థల పరిశీలన కూడా చేసినారు. శనివారం రోజున ఉన్నత పాఠశాల ఆవరణతో పాటు తెలంగాణ క్రీడా ప్రాంగణం స్థలాన్ని పూర్తి స్థాయిలో సర్వే అధికారులు సర్వే నిర్వహించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ దాదాపు 30 కోట్ల ఖర్చుతో ఆధునీకరిస్తూ అదునాతన విద్యా పరికరాలు, అదనపు తరగతి గదులు, స్విమ్మింగ్ పూల్, క్రీడా సామాగ్రి, ప్రత్యేక అధ్యాపకులతో పాటు అన్ని రకాల మౌలిక సదుపాయాలతో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తోడ్పడే విధంగా ఏర్పాటు చేస్తారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయడం పట్ల ప్రజా ప్రతినిధులు, మండల ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆకవరం భవాని, మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బెజ్జంకి అంజయ్య, పాఠశాల పీడీ సమ్మయ్య, సర్వేయర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మా పిల్లలు ప్రభుత్వ బడికే

- **బడిబాటలో పెరుకపల్లి సర్పంచ్, వార్డు సభ్యుల గొప్ప నిర్ణయం**
- **అభినందించిన మండల విద్యాధికారి, పాఠశాల హెడ్ మాస్టార్ ప్రభాకర్**

**ధర్మారం: జూన్ 13 (తెలంగాణ వాణి )**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'బడిబాట' కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున పెరుకపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు ఒక వినూత్న నిర్ణయం తీసుకున్నారు. తమ పిల్లల్ని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకే పంపుతామని ప్రకటించి గ్రామ మండల ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ఉపాధ్యాయులతో కలిసి గ్రామ పంచాయతీ పాలక వర్గం బడిబాటలో సైతం కదిలివచ్చారు. ఇల్లుల్లు తిరుగుతూ ఉపాధి హామీ కూలీల చెంతకు వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల నమోదు పంపే లక్ష్యంగా ఉపాధి పనులు జరుగుతున్న క్షేత్రంలో కూలీలతో సమావేశమయ్యారు. మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు, ఆంగ్ల మాధ్యమ బోధన, డిజిటల్ తరగతులు వంటి సౌకర్యాలను కరపత్రాలు, బ్యానర్ ద్వారా వివరించారు. బడి ఈడు పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ



బడిలో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ గొల్ల కృష్ణ, ఉప సర్పంచ్ మొట్టె తిరుపతి, వార్డు సభ్యులు తమ పిల్లలను ఇక్కడే ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తామని కూలీల సమక్షంలో హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులే ముందుకొచ్చి తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పిస్తామనడంతో కూలీలు హర్షం వ్యక్తం చేశారు. తాము కూడా పిల్లలను ప్రభుత్వ బడికే పంపుతామని హామీ ఇచ్చారు. గ్రామంలో నూటికి నూరు శాతం చేరికలే లక్ష్యంగా ప్రతి ఇంటిని సందర్శించామ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఏ.పి.సి చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి ,పీఎస్ హెచ్ఎం స్వామి నాయక్,అంగన్వాడి టీచర్ పద్మ, వివోయే సుమలత,వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదానికి గురైన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల: జూన్ 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల పట్టణంలోని 40 వ వార్డులో రాచర్ల గంగాధర్ కు చెందిన ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదానికి గురి కావడంతో కాలిపోయిన ఇంటిని మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో ఫోన్ మాట్లాడారు.స్వయం ఉపాధితో జీవనం పొందే గంగాధర్ కుట్టుమిషన్ మరమ్మతులు చేయడం బట్టలు కుడుతు ఉపాధి పొందే నిరుపేద కుటుంబం అని అన్నారు. పూర్తిగా ఇల్లు కాలిపోవడం జరిగిందని ఇందులో 60 మిషన్లు కాలిపోవడం జరిగిందన్నారు.రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా రూ.10 లక్షల రూపాయలు అందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఇల్లు పూర్తిగా కాలిపోయిందని, ఇందులో నివసించే పరిస్థితి లేదని, ఇందిరమ్మ ఇంటిని మంజూరు



చేయాలన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారులతో ఫోన్ లో మాట్లాడితే 8 లక్షల నుండి 10 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్టు తెలపడం జరిగిందన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు.

## ఇంటిపర్మిషన్ ఇవ్వడం లేదని కలెక్టర్‌కు పిర్యాదు

**ధర్మారం :జూన్ 13(తెలంగాణ వాణి )**



ధర్మారం మండల కేంద్రానికి చెందిన గుమ్ముల పద్మ తన ఇంటి నిర్మాణానికి అనుమతి మంజూరు ఇవ్వడం లేదని కోరుతూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షాకు వినతిపత్రం అందించారు. తాను బెస్త సామాజిక వర్గానికి చెందిన నిరుపేద మహిళనని, కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నానని ఆమె తెలిపారు. బొమ్మారెడ్డిపల్లి శివారు ధర్మారం జీపీ పరిధి లోని సర్వే నంబర్ 178/3/2లో 2 గుంటల భూమి ఉన్నది. ఈ స్థలాన్నిఇతరుల వద్ద కొనుగోలు చేసి అందులో రేకులు వేశామని తన స్థలంలో నివాస గృహం నిర్మించుకునేందుకు సంబంధిత అధికారులకుఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ 30 రోజులు గడిచినా ఇప్పటివరకు అనుమతి మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నా స్థలం హద్దులు పుస్కూరి శ్రీనాథ్ రావు కు హద్దులు వేసి అక్కడ భూమి లేకున్నా అతని భూమి చెరువుసమీపంలో సర్వే నం 178/1అ /ఆ/1/1/1కాగా నా సర్వే నంబర్ పై ఉన్న నా భూమిహద్దులు వేసి అప్పటి కార్యదర్శి, కారోబార్ లు కలిసి పూస్కూరి శ్రీనాథ్ రావు కు పర్మిషన్ ఇవ్వడం జరిగిందని కలెక్టర్ పిర్యాదులో పేర్కొన్నారు. ధర్మారం లో పలువురు ప్రభుత్వ భూములకు పట్టాలు పొంది నిర్మాణ అనుమతులు కూడా పొందారని, తన దరఖాస్తును మాత్రం పెండింగ్‌లో ఉంచడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని తెలిపారు. నివాస గృహం నిర్మించుకు నేందుకు పర్మిషన్ లేక ఇబ్బందులు పడుతున్నామని. తన దరఖాస్తును అధికారులు సానుకూలంగా పరిశీలించి ఇంటి నిర్మాణానికి అవసరమైన అనుమతులు మంజూరు చేసి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## తిరుపతిలో తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గా "దోసపాటి'

### ప్రమాణ స్వీకారం చేసిన ఎస్ కె టి గ్రూప్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వరావు



**కొత్తగూడెం, జూన్ 13 (తెలంగాణ వాణి)**
తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గా ఎస్ కె టీ గ్రూప్ సంస్థల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరావు ప్రమాణ స్వీకారం చేశారు. భక్తుల కోసం తిరుమలలో తెలంగాణ భవనం నిర్మాణం చేయదలిచి దాని కోసం చైర్మన్ గా తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు అమరవది లక్ష్మి నారాయణ ఆంధ్ర ప్రదేశ్ రాజకీయవేత్త ప్రముఖ పారిశ్రామికవేత్త టీజీ వెంకటేష్ చేతుల మీదుగా తిరుపతిలో తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గా నియామక పత్రం అందుకున్న ఎస్ కె టీ గ్రూప్ సంస్థల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరావు. ఈ సందర్భంగా దోసపాటి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తిరుపతిలో తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గా బాధ్యతలను వమ్ము చేయకుండా తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ భక్తుల కొరకు తిరుపతిలో భవన నిర్మాణం చైర్మన్గా బాధ్యతలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జిల్లాల నుండి ఆర్య వైశ్యులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగాకలిసి సంతోష్ ముదిరాజ్

**హైదరాబాద్/ శేరిలింగంపల్లి జూన్ 13(తెలంగాణ వాణి విలేకరి)**



ఇటీవల విదేశీ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ని నందినగర్‌లోని వారి నివాసంలో మాజీ మంత్రి హరీష్ రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కొండాపూర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సంతోష్ ముదిరాజ్ ఈ సందర్భంగా విదేశీ పర్యటన విజయవంతంగా పూర్తి చేసినందుకు కేటీఆర్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, ప్రజా సమస్యలు రాబోయే రాజకీయ పరిణామాలపై చర్చించారు.కేసీఆర్ ఆశయాల సాధనకు, కేటీఆర్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలతో కలిసి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు .

## లక్డారం దళిత రైతులకు న్యాయం చేయాలి

మెట్టు శ్రీధర్



**పటాన్ చెరు, జూన్ 13, (తెలంగాణ వాణి రిపోర్టర్)**

మండల పరిధి లోని లక్డారం గ్రామ పరిధిలోని సర్వే నెం. 498లో గల 21 ఎకరాల 31 గుంటల అస్సైన్డ్ భూమిని సాగు చేసుకుంటున్న దళిత రైతులకు ప్రభుత్వం, సంబంధిత అధికారులు న్యాయం చేయాలని నవభారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు,తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ డిమాండ్ చేశారు. శనివారం బాధిత రైతులతో కలిసి భూములను సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత నాలుగు దశాబ్దాలుగా పేద దళిత రైతులు ఈ భూమిని సాగు చేస్తూ తమ కుటుంబాల జీవనాధారంగా కొనసాగిస్తున్నారని తెలిపారు.అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల సంక్షేమం కోసం అవసరమే అయినప్పటికీ, వాటి అమలులో పేద రైతుల జీవనోపాధి దెబ్బ తినకుండా ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఎస్టీపీ (**Sewarage Treatment Plant**) వంటి ప్రజాప్రయోజన ప్రాజెక్టుల ఏర్పాటును వ్యతిరేకించడం లేదని, అయితే భూములు కోల్పోతున్న రైతులకు చట్టబద్ధంగా న్యాయం జరగడం, తగిన పరిహారం లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.సంబంధిత అధికారులు బాధిత రైతుల పరిస్థితిని పునఃసమీక్షించి, వారితో చర్చించి న్యాయబద్ధమైన పరిష్కారం చూపాలని కోరారు. రైతుల హక్కులు, జీవనాధార పరిరక్షణ కోసం తెలంగాణ యువజన సంఘాల సమితి, నవభారత్ నిర్మాణ్ యువసేన ఎల్లప్పుడూ వారి పక్షాన నిలుస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, వీరేషం, నాగరాజు, స్థానిక నాయకులు, బాధిత రైతులు, గ్రామ పెద్దలు యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మనబడి -మన బాధ్యత కార్యక్రమంలో పాఠశాల పరిశుభ్రత



**ఇల్లందకుంట జూన్ 13 (తెలంగాణ వాణి)**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో నిర్వహిస్తున్న "మనబడి --మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా మల్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం పరిశుభ్రత కార్యక్రమం నిర్వ హించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను శుభ్రప రచడంతో పాటు విద్యార్థుల కు పరిశుభ్రత,పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా మోర్చా అధ్యక్షురా లు గుడికందుల పావని,జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల రమేష్,మండల నాయకులు మురహరి,గోపాల్,దేవుని లక్ష్మణ్,పాపారావు,రాజయ్యతో పాటు బీజేపీ కార్యకర్త లు,స్థానిక నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, పరిశుభ్రత పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు.వి ద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించే ందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం

**కరీంనగర్ జూన్ 13 (తెలంగాణ వాణి ప్రతినిది)**





మంచిర్యాల జిల్లా పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో కరీంనగర్ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొద్దిసేపు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆగారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జిల్లా కలెక్టర్ చిత్రామిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి జిల్లాలోని తాజా పరిస్థితులు, జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభి వృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి,డీఆర్వో స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజ శేఖర్,ఆర్డీవో షర్మిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి దమ్మున్టే రాజీనామా చెయ్

- **సత్తా తేల్చుకుందాం : వొడితల ప్రణవ్ సవాల్**
- **బీఆర్ఎస్ హయాంలో ప్రత్యేక ప్యాకేజీ**

**ఎందుకు ఇవ్వలేదు? హరీష్ రావును ప్రశ్నించిన ప్రణవ్**

**జమ్మికుంట:జూన్ 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



హుజూరాబాద్ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం రూపాయి కూడా కేటాయించలేదని, ఎమ్మెల్సీగా విప్‌గా ఉన్న సమయంలో కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి ఏమీ చేయలేదని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ విమర్శించారు. శనివారం హుజూరాబాద్ పట్టణంలోని ప్రతాప్ సాయి గార్డెన్‌లో నిర్వ హించిన బీఎల్ఏల ప్రత్యేక అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. హరీష్ రావు, కౌశిక్ రెడ్డి చేస్తున్న విమర్శలు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకేనని ఆరోపించారు. ఉప ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ప్రొసీడింగ్స్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హుజూరాబాద్‌లో మున్సిపాలిటీ, సర్పంచ్ స్థానాలు, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు మద్దతు ఇచ్చారని, ఇకపై ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ అమలు చేసిందని, మక్కలు, వడ్ల కొనుగోళ్లను చివరి గింజ వరకు నిర్వహించిందని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో నీళ్లు, నిధులు మాయమై అప్పుల భారమే మిగిలిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కౌశిక్ రెడ్డి రాజీనామా చేసి ఎన్నికలకు వస్తే ప్రజాబలం ఎవరిదో తెలు స్తుందని సవాల్ విసి రారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, వైస్ చైర్‌పర్సన్ అంజలి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కలెక్టరేట్ ను అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయండి : కలెక్టర్ చిత్రా మిశ్రా

- **యుద్ధ ప్రాతిపదికన పనులన్నీ పూర్తి కావాలి**
- **పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి**

**నూతన కలెక్టరేట్ భవనం పరిశీలన**

**కరీంనగర్ జూన్ 13 (తెలంగాణ వాణి ప్రతినిది)**



కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవనాన్ని అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సీఎం పర్యటన నేపథ్యంలో శనివారం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రధాన గేటు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్,రోడ్లు-భవనాల శాఖ అధికారులకు, కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. సీఎం పర్యటనకు ముందే అన్ని అభివృద్ధి, మౌలిక సదుపాయాల పనులు పూర్తవ్వాలని స్పష్టం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పా టు చేస్తున్న హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని హెలిప్యాడ్ నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు ఉండే రోడ్డు మార్గాన్ని పరిశీలించి, రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీఎం పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, ప్రోటోకాల్ ఏర్పాట్లు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్ రెడ్డి,ఆర్ అండ్ బి శాఖ ఈఈ నరసింహాచారి, కరీంనగర్ టౌన్ ఏసిపి వెంకటస్వామి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మేడారంలో విజయ సంకల్ప యాత్ర పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ ఉద్యమకారునిలు

**ములుగు, జూన్ 13 (తెలంగాణ వాణి)**



ఈనెల 29న జరగబోయే విజయ సంకల్ప యాత్ర గోడపత్రికలను శనివారం మేడారం పుణ్యక్షేత్రంలో మహిళ ఉద్యమకారునిలు ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మేకల,మాధవి, స్థానిక మహిళా ఉద్యమకారులు మాట్లాడుతూ ఈనెల 29వ జరిగే విజయ సంకల్ప యాత్రన విజయవంతం చేయాలని సమ్మక్క సారక్క అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది ప్రాంతంలో ఉన్నటు ఓవంటి ఉద్యమకారు తప్పకుండా ఈ యొక్క యాత్రకు హాజరై తెలంగాణ ఉద్యమకారుల ఐక్యతను చాటాలని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వనజ సత్య సుజాత రెడ్డి సంధ్య దేవేంద్రారెడ్డి యాస పూలమ్మ జిల్లా మహిళా అధ్యక్షురాలు యాస కళావతి, లక్ష్మీపూర్ సత్యలక్ష్మి హౌసింగ్ బోర్డ్ సత్యలక్ష్మి మండల మహిళా అధ్యక్షురాలు సామ సమ్మక్క ఉపేంద్ర సామ సరోజన తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌ను కలిసిన ఉప సర్పంచ్‌ల ఫోరం ప్రతినిధులు

**పెద్దపల్లి, జూన్ 13 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**



రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ను వారి క్యాంపు కార్యాలయంలో అంతర్గాం మండల నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్‌ల ఫోరం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అంతర్గాం మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు లగిశెట్టి రాకేష్, ఉపాధ్యక్షులు సుమన్, సత్యనారాయణతో పాటు మండలంలోని పలువురు ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఫోరం అధ్యక్షుడు లగిశెట్టి రాకేష్‌కు అభినందనలు తెలియజేసి, శుభాకాంక్షలు అందజేశారు. అంతర్గాం మండల అభివృద్ధి, గ్రామాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుండాలని ఉప సర్పంచ్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం మండలంలోని పలువురు ఉప సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల పై సమీక్షా సమావేశం

**ఆదిలాబాద్, జూన్ : 13 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**




కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు విలేకరుల సమావేశం నిర్వహించి జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా రైతులు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. జిల్లాలో సంక్షేమ పథకాల అమలుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య, పాల్గొన్నారు.

## కొత్తపేటలో ముగిసిన ఉచిత కుంగ్ ఫూ కరాటే శిక్షణ శిబిరం

**--గెలుపొందిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికేట్లు ప్రదానం చేసిన ఎస్ఐ ఉదయ్ కుమార్, సర్పంచ్ మహేందర్ రెడ్డి**

**ఎండపల్లి:జూన్13(తెలంగాణ వాణి)**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో జెఎంర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 35 రోజులుగా నిర్వహించిన ఉచిత కుంగ్ ఫూ కరాటే శిక్షణ శిబిరం శనివారంతో విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణ ముగింపు సందర్భంగా నిర్వహించిన బెల్ట్ పోటీలలో దాదాపు 25 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు ఎస్ఐ ఉదయ్ కుమార్, జె ఎం ర్ ట్రస్ట్ అధినేత మరియు కొత్తపేట సర్పంచ్ మహేందర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై బెల్టులు, సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ... కరాటే అనేది కేవలం ఒక విద్య మాత్రమే కాదని, అది జీవితంలో క్రమశిక్షణను, పెద్దల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరికీ ఆత్మరక్షణకు ఈ విద్య ఎంతగానో ఉపయోగ పడుతుందనీ వివరించారు. అనంతరం కుంగ్ ఫూ కరాటే గ్రాండ్ మాస్టర్ రాజమల్లు మాట్లాడుతూ... విద్యార్థులు ఈ 35 రోజుల శిక్షణతోనే ఆగిపోకుండా, నేర్చుకున్న విద్యను నిరంతరం ప్రతిరోజూ సాధన (ప్రాక్టీస్) చేయాలని పిలుపునిచ్చారు. కుంగ్ ఫూ కూడా జీవిత క్రమశిక్షణలో ఒక భాగమేనని ఆయన పిల్లలకు వివరించారు. ఎంతో ఉత్సాహభరితంగా సాగిన ఈ కార్యక్రమంలో కుంగ్ ఫూ మాస్టర్ రమేష్, శ్రీనివాస్, సంతోష్, రాజేశం, మల్లికార్జున్, లక్ష్మన్, రాజేందర్, మురళితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పిల్లలను అభినందించారు.

## ఉద్యమకారుడు మలికంటి శంకర్ మరణం ఉద్యమకారులకు తీరని లోటు

**ములుగు,జూన్13(తెలంగాణ వాణి)**

:తెలంగాణ ఉద్యమకారుడు రాజుపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మలికంటి శంకర్ రోడ్డు ప్రమాదానికి గురై మరణించడం పట్ల జిల్లా ఉద్యమకారుల ఫోరమ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. నిబద్ధతగా తెలంగాణ కోసం తన జీవితాన్ని వెచ్చించి మండలంలో మంచి పేరు తెచ్చుకున్న శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాల ఆదుకోవాలని ఫోరమ్ జిల్లా అధ్యక్షులు మురహరి బిక్షపతి కోరారు.తెలంగాణ కోసం ఉద్యమించిన ఎందరో అసువులు బాస్తున్నా,వారి త్యాగాలతో పదవులు అనుభవిస్తూ ఉద్యమకారుల సంక్షేమం మరచారని, ఫలితంగా ఎన్నో కుటుంబాలు క్షోభను అనుభవి స్తున్నాయని,యుద్ధ ప్రాతిపదికన సంక్షేమ బోర్డు లేదా కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యమకారులను,వారి కుటుంబాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. లేదంటే మరో ఉద్యమాన్ని చేయాల్సి ఉంటుందన్నారు.. ఉద్యమ కారులకు ఎవరైతే అండగా ఉంటారో ఆ ప్రభుత్వంను వారే కాపాడుకుంటారని తెలిపారు

## అభివృద్ధిలో గ్రామాన్ని నెంబర్ వన్ గా నిలబెట్టాం ఓర్వలేకనే ప్రతి పక్షాల కుట్ర

సర్పంచ్ గట్టు శారద గంగారం



**జగిత్యాల/ బుగ్గారం: 13 జూన్ (తెలంగాణ వాణి విలేకరి)**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ శారదా గట్టు గంగారం ఒక ప్రకటన చేస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ వీరిద్దరూ గత 20 సంవత్సరాల నుండి ప్రజాక్షేత్రంలో ఎలాంటి పదవులు లేకపోయినా ప్రజాసేవకై ముందున్నామంటూ ఏనాడు పదవులు ఆశించలేదు ప్రజా క్షేమమే ధ్యేయమంటూ,గ్రామ అభివృద్ధి కొరకై ముందుకెళ్లడమే తప్ప ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దన్న ఆలోచనతో ముందుకెళ్లామంటూ వివరించారు.

ప్రజా బలమే మా బలమని ప్రజాసేవకే మేము పాటు పడదామంటూ,ప్రజల ఆశీర్వదిస్తే అధిక మెజార్టీతో సర్పంచ్ గా గెలుపొందామని శారద గట్టు గంగారం పేర్కొన్నారు.

ఇదంతా మాజీ ప్రజా ప్రతినిధి కుట్ర గత నెల రోజుల నుండి కొంతమంది అమాయక ప్రజలను అడ్డుగా పెట్టుకొని రాజకీయం చేస్తున్నారంటూ ఎదుర్కోలేక మా మీద నిరాధారమైన ఆరోపణలు చేస్తూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని తెలిపారు. మేము ప్రజలకు చేసే సేవలు ప్రజలకు అన్ని తెలుసు కాబట్టి మాజీ ప్రజా ప్రతినిది ఎన్ని కుట్రలు చేసినా మమ్మల్ని ఏం కూడా చేయలేడంటూ తెలియజేశారు.

## చినుకు పడితే ప్రయాణం నరకమే

మల్లేపల్లి రాజేందర్ రెడ్డి



**తెల్లాపూర్ జూన్ 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెల్లాపూర్ డివిజన్‌లో చిన్నపాటి వర్షానికే రోడ్లు జలమయమై, గుంతల్లో నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ కిసాన్ మోర్చా సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మల్లేపల్లి రాజేందర్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ నుంచి ఉస్మాన్ నగర్ మార్గాన్ని పరిశీలించిన ఆయన, వెంటనే రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్



**నాగిరెడ్డిపేట మండలం జూన్ 13:( తెలంగాణ వారి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని నల్లకుంట తండాలో శనివారం రోజున జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత–వెంకటరామిరెడ్డి ప్రారంభించారు . ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ...... కొనుగోలు నిర్వహణ వేగాంతంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు . ఎలాంటి ఇబ్బందులు కలవకుండా కొనుగోలు చేయాలని సెంటర్ ఇన్చార్జిలకు తెలిపారు . అలాగే రైతుల కూడా సహకరించాలని కోరారు . ఇట్టి కార్యక్రమంలో తాండూర్ సొసైటీ చైర్మన్ అక్కిడి గంగారెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ , గ్రామ సర్పంచ్ బాల్య నాయక్ , ఉప సర్పంచ్ వసురాం , వజ్రా నాయక్ , డైరెక్టర్లు హనుమాన్ నాయక్ , కిషన్ , బన్సి , నాయకులు , కార్యకర్తలు , రైతులు, తదితరులు పాల్గొన్నారు

## యువ జర్నలిస్టుకు తెలంగాణ స్ఫూర్తి నంది పురస్కారం




**జమ్మికుంట జూన్ 13 (తెలంగాణ వాణి)**
మీడియా రంగంలో విశిష్ట సేవలు అంది స్తూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ల డంలో కీలక పాత్ర పోషిస్తున్న జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన యువ జర్నలిస్టు గండి రంజిత్ కుమార్ గౌడ్‌కు ప్రతిష్టాత్మకమైన తెలంగాణ స్ఫూర్తి నంది పురస్కారం లభించింది. జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో వరంగల్‌లోని టీఎన్జీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. మీడియా రంగంలో రెండు దశాబ్దాలుగా సేవలందిస్తూ ప్రజా సమస్యల ను గుర్తించి వాటి పరిష్కారా నికి అధికారులకు చేరవేయ డంలో విశేష కృషి చేసినం దుకు ఈ గౌరవం దక్కింది. అం తేకాకుండా తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్య మకారుల పోరాటాలను చిత్రీకరిస్తూ ఉద్యమ చరిత్రను ప్రజలకు చేరవేయడంలోనూ రంజిత్ కుమార్ గౌడ్ తన వంతు సేవలు అందించారు. సమాజ సేవ, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజల మన్ననలు పొందిన ఆయనను పుర స్కారానికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా గండి రంజిత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ స్ఫూర్తి నంది పురస్కారం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నా రు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిం దని, భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత అంకితభా వంతో పనిచేస్తానని తెలి పారు. రంజిత్ కుమార్ గౌడ్‌కు పురస్కారం లభించడంతో కోరపల్లి గ్రామ ప్రజలు, మీడియా మిత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## సంకల్పమే మా సంకల్ప ఫౌండేషన్ నినాదం

**హుజూర్ నగర్ జూన్ 13 తెలంగాణ వాణి**
హుజూర్ నగర్ పట్టణ 14వ వార్డుకు చెందిన నక్క శ్రీనుకు చెట్టుపై నుంచి పడి నడుమువిరిగి .ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడని తెలుసుకున్న సంకల్ప ఫౌండేషన్ ప్రతి నెల ముగ్గురికి సహాయం చేయాలని ఫౌండేషన్ సభ్యులు నిర్ణయించుకున్నారు దీనిలో



భాగంగా .నక్క శ్రీను వద్దకు వెళ్లి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు కుక్కల వేణు .ప్రసాద్ ఉపాధ్యక్షులు .అనంత నరేష్ ఫౌండేషన్ సభ్యులు ఇందిరాల నరేష్ ఆధ్వర్యంలో 5 వేల రూపాయలు అందించారు ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ. నలుగురికి సహాయం చేసే మన సత్వం ప్రతి ఒక్కళ్ళు అల మార్చుకోవాలని మనిషి తోటి మనిషికి ఉపయోగపడ్డప్పుడే మానవత్వం నిలుస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో. నరసింహారావు. శివ .రామకృష్ణ .వెంకటేశ్వర్లు మంగతాయారు. తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ సంస్థలను బలహీనపరుస్తున్న కేంద్రం

**సర్ పై బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి**
**అవగాహన శిబిరంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**
**తిమ్మాపూర్:జూన్ 17 (తెలంగాణ వాణి)**
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయ కత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరుస్తోందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ విమర్శించారు. శనివారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామం లోని సాయిరాం గార్డెన్‌లో సర్ పై నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని మోడీ అనుసరిస్తున్న విధానాల వల్ల రాజ్యాం గబద్ధ సంస్థల స్వతం త్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నా యని, ఇలాంటి తరుణంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నా రు. కాంగ్రెస్ పార్టీ అనుకూలు రను, మైనార్టీ వర్గాలకు చెందిన వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించే కుట్రలో భాగంనే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) చేపట్టిందని ఆయన ఆరోపించారు. సర్ పై కాంగ్రెస్ పార్టీకి చెందిన





బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని, ఆదమరిస్తే పార్టీకి అపార నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఓటరు జాబితా ప్రజాస్వా మ్యానికి పునాది వంటిదని, ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత బూత్ స్థాయి కార్యకర్తలపై ఉంద న్నారు. గ్రామాలు, వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాలను పరిశీలించి, కొత్తగా అర్హత పొందిన యువత పేర్లు నమోదు చేయించడం, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలను గుర్తించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అనంతరం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) పై కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లకు మానకొండూర్ నియోజకవర్గ సమన్వయకర్త, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అవగాహన కల్పించారు. సర్ లోని వివిధ అంశాలపై వివరిస్తూ పూర్తి స్థాయిలో అవగాహన కల్పిం చారు. అంతే కాకుండా బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకుల సందేహాలను నరేందర్ రెడ్డి నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ కూన శ్రీశైలం గౌడ్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, సుధగోని లక్ష్మి నారాయణ గౌడ్, తిమ్మా పూర్, ఇల్లంతకుంట, బెజ్జంకి, గన్నేరువరం, మానకొండూర్, శంకరపట్నం మండలాల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, లింగాల శ్రీనివాస్, బొడ్డు సునిల్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండారి తిరుపతి, పార్టీ మండల పార్టీ మాజీ అధ్య క్షులు మోరపల్లి రమణా రెడ్డి, నందగిరి రవీంద్రచారి, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు పులి కృష్ణ, మద్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మామిడి అనిల్, కంది అశోక్ రెడ్డి, టి. రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, తొర్తి అరవింద్ తోపాటు పార్టీ జిల్లా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచు లు, ఉప సర్పంచులు, త దితరులు పాల్గొన్నారు.

# రేణిగుంటలో ఇసుక రీచ్ ప్రారంభం

**తిమ్మాపూర్ జూన్ 13 (తెలంగాణ వాణి)**
తిమ్మాపూ ర్ మండలం రేణిగుంట గ్రామంలో గనుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ను శనివారం మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇసుక రీచ్ ద్వారా స్థానిక యువతకు, గ్రామ ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. రీచ్ నిర్వహించడం వల్ల గ్రామానికే కాకుండా రాష్ట్రానికి కూడా ఆదాయం సమకూరుతుందన్నారు .ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా కార్యకలాపాలు నిర్వహిం చాలని ఎమ్మెల్యే సూచించా రు. గ్రామాభివృద్ధి, ప్రజల జీవనోపాధి మెరుగుదల కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు



సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇసుక ట్రాక్టర్లు నడుపుకొని జీవనం సాగించే వారికి ఇదొక మంచి అవకా శమని, తాగి ట్రాక్టర్లు నడిపి ప్రమాదాల బారిన పడవద్దని ఆయన సూచించారు. మితిమీరిన వేగంతో ట్రాక్టర్ నడపకూడదని, అతివేగమే ప్రమా దాలకు హేతువు అని ఆయన గుర్తు చేశారు. ఇసుక ట్రాక్టర్లను పోలీసులు ఆపిన ప్పుడు వాటికి సంబంధించిన పత్రాలను చూపించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, ఎస్ఐ అన్వర్, సర్పంచ్ ఆంజనే యులు, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి గనుల శాఖ ఆర్ఐ తోపాటు తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు రాములు యాదవ్, ఎల్క రాజు, తుమ్మనపల్లి శ్రీనివాస రావు, గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, తమ్మినవేని రమేష్, కంది అశోక్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో ఫ్లెక్సిబుల్ ట్రాఫిక్ డెలినేటర్ల ఏర్పాటు.

**హుస్నాబాద్ ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్లు.**
**హుస్నాబాద్ జూన్13(తెలంగాణ వాణి ఆర్.సి)**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో ఫ్లెక్సిబుల్ ట్రాఫిక్ డెలినేటర్లను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఆఫీస్ రోడ్డులోని ఏసీపీ కార్యాలయం వద్ద, ప్రభుత్వ ఆసుపత్రి మూల మలుపు వద్ద నాగారం రోడ్డు వైపు, కరీంనగర్ రోడ్డు వైపు, ఆఫీస్ రోడ్డు వైపు, మల్లె చెట్టు చౌరస్తా నుండి గౌరవెల్లి రోడ్డు వైపు, అక్కన్నపేట చౌరస్తా నుండి నాగారం రోడ్డు వైపు, డిపో క్రాస్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ డెలినేటర్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా రహదారుల ఇరువైపులా ఉన్న నీటి గుంతలను మొరం మట్టితో నింపి చదునుచేసివాహనదారులకు సౌకర్యవంతమైన ప్రయాణ మార్గాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ



వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణతో పాటుట్రాఫిక్‌నుక్రమబద్ధీకరించడం, వాహనాల రాకపోకలను సులభతరం చేయడం లక్ష్యంగా ఈ డెలినేటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హుస్నాబాద్ కేంద్రానికి ప్రతిరోజూ చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు, వాహనదారులు వస్తుండటంతో ట్రాఫిక్ సమస్యలుతలెత్తుతున్నాయని, వాటిని తగ్గించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఫ్లెక్సిబుల్ ట్రాఫిక్ డెలినేటర్ల ఏర్పాటు ద్వారా వాహనదారులు తమ తమ మార్గంలో ప్రయాణించే అవకాశం కలుగుతుందని, రాంగ్ రూట్ డ్రైవింగ్, అనధికార యూ–టర్న్‌లు, ట్రాఫిక్ అంతరాయాలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ముఖ్యంగా ప్రధాన కూడళ్ల వద్ద వాహనాల క్రమబద్ధమైన రాకపోకలకు ఇవి దోహదపడ తాయని అన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రహదారులపై ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అధిక వేగంతో వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సహకారంతోనే సురక్షితమైన ట్రాఫిక్ వ్యవస్థనునెలకొల్పగలమని, పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించి ప్రజలకు సురక్షితమైన ప్రయాణ వాతావరణం కల్పించేందుకు పోలీసు శాఖ నిరంతరం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ ఏర్పాట్లలో ట్రాఫిక్ కానిస్టేబుళ్లు శేఖర్, సంపత్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

**టియు డబ్ల్యూ జె (ఐ జె యు) ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి**
**నకిరేకల్ : జూన్12 (తెలంగాణ వాణి)**
నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఁఖఔజీ (×జీఖ) నకిరేకల్ మండల కమిటీ సభ్యులను ప్రభుత్వ విప్ , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫారాలపై ప్రత్యేక రాయితీలు కల్పించాలని కోరుతూ శనివారం టి యు డబ్ల్యూ జె (ఐ జె యు) నాయకులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టుల కుటుంబాలు పెరుగుతున్న విద్యా ఖర్చులతో ఇబ్బందులు



ఎదుర్కొంటున్న నేపథ్యంలో మొదటి విద్యార్థికి 75 శాతం, రెండవ విద్యార్థికి 50 శాతం, మూడో విద్యార్థికి 30 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. అలాగే విద్యా సామాగ్రిపై కూడా ప్రత్యేక రాయితీ అందించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపై స్పందించిన ఎమ్మెల్యే ఈ అంశాన్ని జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల సతీష్, నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకు సతీష్, మండల అధ్యక్షుడు బెల్లి సాయికుమార్, ప్రధాన కార్యదర్శి గడగోజు రవీంద్ర చారి, తూడి మోహన్, కోశాధికారి గోపి, కార్యదర్శి నరసింహ, సహాయ కార్యదర్శి సైదులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు రాజు, గోవర్ధన్, చందు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

**ఎల్లారెడ్డి జూన్ 13 తెలంగాణ వాణి ప్రతినిధి**
కామారెడ్డి జిల్లా కేంద్రం బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మాలోత్ హరిలాల్ నాయక్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పెంచుతున్న ఫీజులు అరికట్టాలి, తెలంగాణ రాష్ట్రంలో రైట్ టు ఎడ్యుకేషన్ విద్యా హక్కు చట్టాన్ని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం విద్యార్థుల ఫీజులు, బుక్స్, నోట్స్, యూనిఫామ్లు షూస్, టై, బెల్ట్ లు ఇలా ప్రతి ఒక్కటి విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర్నుంచి కొనాలని, సామాన్య మధ్యతరగతి కుటుంబాలపై మరింత భారాన్ని మోపుతున్నారని విమర్శించారు. విద్యను వ్యాపారంగా మార్చకుండా ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని ప్రైవేట్ పాఠశాలల ఫీజులు నియంత్రణ కు కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై అధిక బరువు ఉన్న పుస్తకాల భారాన్నికూడా తగ్గించే చర్యలు తీసుకోవాలని, ప్రతి ప్రవేట్ స్కూల్లో ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల పిల్లలకు 20% ఉచితంగా విద్యను అందజేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు అమలుపరచకపోవడం తనే విద్యాశాఖ మంత్రిగా ఉండి ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు తో ఒక కమిటీని వేసి ఫీజు నియంత్రణ చేయకపోవడం సిగ్గుచేటు మీరు వెంటనే రైట్ టు ఎడ్యుకేషన్




హక్కు చట్టాన్ని వెంటనే అమలుపరిచి ప్రైవేట్ స్కూల్లో చదివే పిల్లలకు ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పిల్లల ఫీజుల నియంత్రణ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రైవేటు స్కూళ్లకు ఒకే ధరల పట్టిక అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఫీజు విధానాన్ని రూపొందించి అమలు చేయాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకొని విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రయోజనాలను కాపాడాలని, బహుజన్ సమాజ్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో పాల్గొన్నవారు జిల్లా ఉపాధ్యక్షులు కోకొండ రాజేందర్, కామారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ ఈసిరికాయల సాయిలు, కామారెడ్డి అసెంబ్లీ అధ్యక్షులు నత్తి జీవన్, ఎల్లారెడ్డి అసెంబ్లీ అధ్యక్షులు మరలు సాయిబాబా, ఎల్లారెడ్డి అసెంబ్లీ ఉపాధ్యక్షులు కుసుల కంటి సాయిలు, కామారెడ్డి అసెంబ్లీ కోశాధికారి బానోత్ పిర్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ప్రకటన చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**నాగిరెడ్డిపేట మండలం జూన్ 13:( తెలంగాణ వాని ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలం కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే మదన్మోహన్రావు ప్రకటించారు . ఈ కార్యవర్గంలో భాగంగా మండల అధ్యక్షులుగా శ్రీధర్ గౌడ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ..... మాపై నమ్మకంతో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ నమ్మకాన్ని మమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తామని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు విస్తృత ప్రచారాన్ని కమిటీ ఏర్పాటు చేసిన శ్రీధర్ గౌడ్ తెలిపారు . గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికి ముందు ఉంటామని తెలిపారు .

## దాడి చేసి డబ్బులు వసూలు చేసిన ఇద్దరికి రిమాండ్




**హసన్ పర్తి జూన్ 13(తెలంగాణ వాణి ప్రతినిధి)**
హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో దాడి చేసి బలవంతంగా డబ్బులు వసూలు చేసిన కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం పెంబర్తి గ్రామానికి చెందిన ఇనుగాల కల్యాణ్ రెడ్డి ఈ నెల 9న ముచ్చర్ల గ్రామ శివారులోని ఓ రైస్ మిల్లు వద్ద ఉండగా ఇద్దరు వ్యక్తులు అడ్డగించి దావత్ కోసం రూ.500 ఇవ్వాలి" అంటూ డిమాండ్ చేశారు. బాధితుడు నిరాకరించడంతో అతనిపై దాడి చేసి బెదిరించి రూ.500 బలవంతంగా తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాగే అతని మొబైల్ ఫోన్‌ను లాక్కునేందుకు కూడా ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ముచ్చర్ల గ్రామానికి చెందిన మట్టెడ సంతోష్ అలియాస్ చంటి, గుండ్లసింగారం గ్రామానికి చెందిన నక్క రాములను అరెస్ట్ చేశారు. హసన్ పర్తి ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ పర్యవేక్షణలో ఎస్ ఐ పి. గోవర్ధన్ నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరు పరిచారు. అనంతరం వారిని జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**--- చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్**

**చౌటుప్పల్, జూన్ 13 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**



భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని శనివారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని విద్యుత్ స్తంభాలు, చెట్లు, అకాల వర్షానికి కూలిపోయే ప్రమాదం ఉన్నందువలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వార్డుల్లో విద్యుత్ స్తంభాలు గానీ , చెట్లు గానీ కూలిపోయినచో స్థానిక కౌన్సిలర్లు గాని, మున్సిపాలిటీ సిబ్బందికి కమిషనర్ కి తెలియజేయాలన్నారు. తప్పనిసరి అయితే తప్ప ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని చైర్మన్ సూచించారు.

## మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్గా ' 'సుభాషిని" ప్రమాణ స్వీకారం

**శుభాకాంక్షలు తెలిపిన పలువురు**

**కొత్తగూడెం, జూన్ 13 (తెలంగాణ వాణి)**



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ గా కొత్తగూడెంకు చెందిన దారా సుభాషిని నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీ సభ్యులు బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో మహిళ విభాగం నూతన కమిటీ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్ర మహిళా విభాగానికి ఉపాధ్యక్షురాలుగా నియమించబడిన సుభాషిని కూడా పదవి బాధ్యతలకు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన సుభాషినికి పలువురు మహిళలు శు భాకాంక్షలు తెలిపారు. అంతేకాక రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు కూడా ఆమెకు శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందించారు. పలువురు మాట్లాడుతూ రాష్ట్ర మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలుగా నియమించబడిన సుభాషిని నాయకత్వంలో మహిళా శక్తి మరింత బలపడాలని, ఆర్యవైశ్య సమాజాభివృద్ధికి మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర శిరీష, వల్లాల శిరీష, రావి కంటి శ్రీదేవి, దారా వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## బాపన కుంట చెరువుకు కొత్త తలుపులు బిగింపు



**డిండి జూన్ 13( తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి ఆయకట్టు పరిధిలో గల బాపన కుంట చెరువు తలుపుల మరమ్మత్తు గత పది సంవత్సరాలు ఎన్ని పర్యాయాలు ప్రయత్నించిన చేయలేని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశాల మేరకు ఏకంగా కొత్త తలుపులు మరియు సామాగ్రి బిగించడం జరిగింది కాలువలో పేర్కొన్న నాచు పూడిక కూడా తొలగించడానికి ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుచున్నవి. ఇట్టి పనులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు గారు మరియు శశిధర్ రెడ్డి సుమిత్ రెడ్డి సిపిఐ మండల నాయకులు తుం బుచ్చిరెడ్డి ఎండి మైనుద్దీన్ గారు పర్యవేక్షించడం జరిగింది.

# విద్యుత్ షాక్‌తో మృతి చెందిన అజయ్ కుటుంబానికి న్యాయం చేయాలి : బీఎస్పీ

**మృతుడి కుటుంబానికి 5 లక్షలు ఇప్పిస్తు ఇద్దరు యాజమాన్యాలపై**

**కేసు నమోదు చేయించిన బిఎస్పీ నేత నిషాని**

**కరీంనగర్, జూన్ 13 (తెలంగాణ వాణి)**



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన జేరిపోతుల అజయ్ కుటుంబానికి న్యాయం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో పద్మనగర్‌లోని కోటా ప్రైవేట్ విద్యాసంస్థల ముందు ధర్నా నిర్వహించారు. మృతుడి కుటుంబ సభ్యులతో కలిసి పార్టీ నాయకులు ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న టూ టౌన్ సీఐ సృజన్ రెడ్డి ఘటనాస్థలికి చేరుకుని ఆందోళనకారులు, కుటుంబ సభ్యులతో చర్చించి ధర్నాను విరమింపజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ చీఫ్ జోన్ ఇన్‌చార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం మాట్లాడుతూ, కోటా విద్యాసంస్థల యాజమాన్యం మరియు లాయిడ్ కంపెనీ నిర్లక్ష్యం, తగిన భద్రతా చర్యలు చేపట్టకపోవడం వల్లే అజయ్ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడని ఆరోపించారు. కళాశాల భవనానికి అవసరమైన అనుమతులు ఉంటే రాత్రికి రాత్రే కళాశాల బోర్డులను ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. జిల్లాలోని కార్మిక శాఖ, భవన నిర్మాణ శాఖ, విద్యాశాఖ అధికారులు నిబంధనల అమలుపై సరైన పర్యవేక్షణ చేయడం లేదని విమర్శించారు. జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే బాధిత కుటుంబానికి రూ.5 లక్షల నష్టపరిహారం అందించడంతో పాటు కోటా విద్యాసంస్థల యాజమాన్యం, లాయిడ్ కంపెనీపై కేసులు నమోదు చేయించినట్లు నిషాని రామచంద్రం తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాతంగి అశోక్, జోన్ ఇన్‌చార్జ్ కల్లెపెల్లి రాజేందర్, పార్లమెంట్ ఇన్‌చార్జ్ బోయిని బాబు, సిరిసిల్ల అంజయ్య, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటయ్య మృతి పార్టీకి తీరని లోటు : ఎమ్మెల్యే కూనంనేని

**నమ్మకమైన సీనియర్ నాయకుడిని కోల్పోయాం**

**కొత్తగూడెం, జూన్ 13 (తెలంగాణ వాణి)**
సీపీఐ సీనియర్ నాయకుడు పొన్నబోయిన వెంకటయ్య మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం వెంకటయ్య నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి గాఢ సానుభూతి తెలిపారు. దశాబ్దాలుగా పొన్నబోయిన కుటుంబం పార్టీ బలోపేతానికి అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. వెంకటయ్య వంటి నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, కార్పొరేటర్ బండి నర్సింహా, పొన్నబోయిన కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యసభలో బలం పెంచుకోవడానికి బీజేపీ కుట్రలు : ఎంపీ మల్లు రవి ఆరోపణలు

ఆమనగల్లు : రాజ్యసభలో తమ బలం పెంచుకోవడానికి బీజేపీ ఎన్నికల సంఘంతో కుమ్మక్కైందని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి ఆరోపించారు. శనివారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మీనాక్షి నటరాజన్ విషయంలో బీజేపీ వ్యవహరిస్తున్న తీరుచూస్తుంటే దేశంలో ప్రజాస్వామ్యం ఉందా, లేక నియంతృత్వ పాలన కొనసాగుతోందా అనే అనుమానం కలుగుతోందని విమర్శించారు. మీనాక్షి నటరాజన్‌పై ఎలాంటి కేసు నమోదు కాలేదని, కేవలం నోటీసు మాత్రమే జారీ అయిందని స్పష్టం చేశారు. బీజేపీ ఫాసిస్టు విధానాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, ప్రజాస్వామ్య విలువలను తుంగలో



తొక్కుతూ కాంగ్రెస్ నాయకుల పై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విభేదాలు సహజమేనని, అయితే వాటిని సాకుగా చేసుకుని కుట్రలకు పాల్పడటం సిగ్గుచేటని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఓట్ల చోరీకి పాల్పడిన బీజేపీ, ఇప్పుడు రాజ్యసభ సీటును కూడా చోరీ చేసిందని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల్లో అర్హులైన ఓటర్ల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించినట్లుగానే, తెలంగాణలో కూడా అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించి అధికారం చేపట్టాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రవికాంత్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, కో-ఆప్షన్ సభ్యుడు ఖాదర్, నాయకులు రాములు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ 12 ఏళ్ల పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి : మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్

: దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ దేశంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని, గత 12 సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని బీజేపీ నాయకులు, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ 12 ఏళ్ల సుపరిపాలన సందర్భంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న ఆర్టికల్ 370 రద్దు, రామమందిర నిర్మాణం, కామన్ సివిల్ కోడ్, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి పలు కీలక అంశాలకు మోదీ ప్రభుత్వం పరిష్కారం చూపిందన్నారు. దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల నిర్మాణం, విమానాశ్రయాల అభివృద్ధి, బుల్లెట్ రైలు ప్రాజెక్టు వంటి అనేక ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలను చేపట్టిన ఘనత బీజేపీ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు.ప్రపంచ దేశాల్లో భారతదేశ ప్రతిష్ఠ పెరిగిందని, యుద్ధ పరిస్థితుల్లో విదేశాల్లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చిన ఘనత కూడా ప్రధాని నరేంద్ర మోదీకే దక్కుతుందని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో లేకపోయినా, తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు కేటాయించిందన్నారు. ములుగు ఏజెన్సీ ప్రాంతానికి గిరిజన విశ్వవిద్యాలయం మంజూరు చేయడం, అలాగే ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో నరేంద్ర మోదీ నాలుగోసారి ప్రధానమంత్రి కావడం ఖాయమని, రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్య జవహర్‌లాల్, అజ్మీర కృష్ణవేణి నాయక్, రాష్ట్ర నాయకులు భూక్య రాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు జింకల కృష్ణాకర్ రావు, అల్లే శోభన్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హెల్త్ కేర్ ఇన్నోవేషన్స్ సెంటర్‌గా హైదరాబాద్ : మంత్రి శ్రీధర్ బాబు

**రాబోయే ముప్పును ముందే అంచనా వేసే స్థాయికి వైద్య రంగం**

**ఏఐ ఎప్పటికీ వైద్యుడికి ప్రత్యామ్నాయం కాదు**

**ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఏఐ ఇన్ హెల్త్ కేర్ పాల్గొన్న మంత్రి**

హెల్త్ కేర్ ఇన్నోవేషన్స్ కేంద్రంగా హైదరాబాద్ ను ప్రపంచపటంలో నిలపాలన్నదే తమ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలకు ఊతమిచ్చేలా, ఆవిష్కర్తలను ప్రోత్సహించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఎకో సిస్టంను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. హైటెక్ సిటీలోని యశోదా ఆసుపత్రిలో రెండ్రోజుల పాటు నిర్వహించనున్న ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఏఐ ఇన్ హెల్త్ కేర్ ను ఆయన శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఏఐ ఏదో ఒక రంగానికి మాత్రమే పరిమితం కాలేదని, అన్నింటికి విస్తరించి మానవ జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా కేవలం వ్యాధి నిర్ధారణ దశకే పరిమితం కాకుండా.. రాబోయే ముప్పును ముందే అంచనా వేసే స్థాయికి వైద్య రంగాన్ని చేర్చిందన్నారు. అలాగే ప్రతి రోగికి ప్రత్యేక వ్యక్తిగత వైద్య సంరక్షణను అందించే సాధనంగా మారిందన్నారు. ఏఐ ఎప్పటికీ వైద్యుడికి ప్రత్యామ్నాయం కాలేదని స్పష్టం చేశారు. సాంకేతికతకు మానవీయ విలువల్ని జోడించినప్పుడే సమాజానికి మేలు జరుగుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా వృద్ధుల జనాభా పెరుగుతున్న తరుణంలో.. క్యాన్సర్, గుండెజబ్బులు వంటి క్లిష్టమైన ఆరోగ్య సవాళ్లకు సరికొత్త పరిష్కారాలు, ఆవిష్కరణలు రావాల్సిన అవసరముందన్నారు. అందుకు... హైదరాబాద్ ను ఒక ల్యాంచ్ ప్యాడ్ తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. అకాడెమియా, ఇండస్ట్రీ మధ్య బలమైన అనుసంధానం ఏర్పడినప్పుడే ఏఐ హెల్త్ కేర్ ఆవిష్కరణలు సామాన్యుడికి అందుతాయన్నారు. భవిష్యత్తు సవాళ్లను ముందే ఎదుర్కొనేలా... కొత్త ఆలోచనల్ని ప్రోత్సహించే ఇన్నోవేషన్ ఆధారిత వ్యూహాలతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఆవిష్కరణలు కేవలం ల్యాబ్‌లకే పరిమితం కాకుండా, సమాజంలో నిజమైన మార్పును తీసుకొచ్చేలా ఆవిష్కర్తలు, స్టార్టప్స్ కు మార్గనిర్దేశం చేస్తున్నామన్నారు. పరిశోధనలకు ఊతమిచ్చేలా దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత డేటా ఎక్స్ ఛేంజ్ ను ప్రారంభించామన్నారు. లైఫ్ సైన్సెస్ లో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు 'వన్ బయో' పేరిట ప్రత్యేక వ్యవస్థను అందుబాటులోకి తెచ్చామన్నారు. స్టార్టప్స్ కు అండగా నిలిచేందుకు 'ఫండ్స్ ఆఫ్ ఫండ్స్'ను ఏర్పాటు చేశామని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. హైదరాబాద్ వేదికగా గ్లోబల్ హెల్త్ టెక్




విప్లవంలో భాగస్వామ్యం కావాలని నిపుణులు, ఆవిష్కర్తలు, కంపెనీలు, స్టార్టప్స్ ను సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు.



# బడిలోనే దేశ భవిష్యత్‌కు పునాది!

విద్యావైద్యమే పేదరిక నిర్మూలనకు సామాజిక పురోభివృద్ధికి దోహదపడతాయని సిఎం రేవంత్ రెడ్డి నీతి ఆయోగ్‌లో చెప్పిన మాటలు అక్షర సత్యాలు. కులరహిత సమాజానికి ఇది దోహదపడుతుందని కూడా అభిప్రాయపడ్డారు. అయితే ఇది ఎంతవరకు ఆచరణ చేస్తున్నారో ఆత్మపరిశీలన చేసుకునే సమయం వచ్చింది. స్కూళు తెరవబోతున్నారు. గత రెండున్నరేళ్లుగా స్కూళ్లను ఏ మేరకు అభివృద్ధి చేశారో చెప్పాలి. వసతి గృహాలు మృత్యుకుహరాలుగా మారాయి. యంగ్ ఇండియా స్కూళ్లు అంటూ ఊదర గొట్టడం కాకుండా ఉన్న స్కూళ్లను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలి. ఒకవేళ యంగ్ ఇండియా స్కూళ్లు కావాలనుకుంటే..వాటితో పాటు ఉన్న స్కూళ్లను బలోపతేం చేయాలి. స్కూళ్లను హాస్టళ్లను అనుసంధానించడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయి. దీనిగురించి పట్టించుకోవడం లేదు. పాఠశాలల తో వసతిగృహాలను అనుసంధానించి, సకల సౌకర్యాలు కలిగిస్తే...సిఎం రేవంత్ కోరుకున్న కులరహిత విద్యావిధానం సాధ్యమవుతుంది. అందుకు పెద్దగా పెట్టుబడులు అవసరం లేదు. ఇప్పుడు ఖర్చు చేస్తున్న బడ్జెట్‌లోనే కలెక్టర్లకు ఈ పని అప్పగించి పర్యవేక్షిస్తే సత్వర విజయం సాధించవచ్చు. ఎందుకంటే... స్వేచ్ఛా వాతావరణంలో ఆడుతూ.. పాడుతూ గడపాల్సిన బాలలు పనిలో బందీ అవుతున్నారు. అక్షరాలు దిద్దాల్సిన సమయంలో పత్తి చేలలో పనిచేస్తున్నారు. పుస్తకాల సంచీతో బడికి వెళ్లాల్సిన వారు హోటళ్లు, మెకానిక్ షెడ్లలో కార్మికులుగా మారుతున్నారు.. అక్షరాలు దిద్దాల్సిన చేతులతో బట్టీల్లో ఇటుకలను మోస్తున్నారు. అందుకు తల్లిదండ్రుల పేదరికమే ప్రధాన కారణం. చదువు ప్రాధాన్యంపై వారికి అవగాహన లేకపోవడం, నిరక్షరాస్యత ఇతర కారణాలని చెప్పవచ్చు. పేదరికం బాలల పాలిట శాపంగా మారకుండా ప్రతి ఒక్కరిని బడిలో చేర్పించే బాధ్యత గ్రామాలకు అప్పగించాలి. సర్పంచ్‌లను ఇందుకు బాధ్యులను చేయాలి. ఆర్థిక స్థోమత లేక,కుటుంబ పోషణ భారమై తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి బదులు పనులకు పంపిస్తున్నారు. కొందరు గొర్రెలు, పశువుల కాపరులుగా మారుతున్నారు. మరికొందరు బాలలు యాచకులుగా వీధుల్లో కనిపించడం ఆవేదన కలిగిస్తోంది. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ఎన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నా పూర్తిస్థాయి ఫలితాలు సాధ్యం కావడం లేదు. పట్టణ శివారు ప్రాంతాల్లో ఇటుక బట్టీల్లో బాలలు కూలీలుగా పనిచేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాల రిజిస్టర్‌లో పేర్లు ఉన్నా.. బాలలు మాత్రం పత్తిచేలల్లో, ఇటుకల బట్టీల్లో పని చేస్తుంటారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో ఇలా వందలాది మంది బాల కార్మికులను గుర్తించారు. ఈ క్రమంలో మళ్లీ స్కూళ్లు తెవరబోతున్న క్రమంలో పిల్లల సంఖ్య పెంచాలని విద్యాశాఖ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఒక ప్రణాళిక లేకపోవడం వల్ల వారు పాఠశాల వరకు రాలేకపోతున్నారు. పిల్లలకు ఉచితంగా భోజనం కల్పిస్తున్నా ఆకర్శించలేకపోతున్నారు. ఇందుకోసం గ్రామస్థాయిలో సర్వే చేయిలి. స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలి. ఎందుకంటే దేశ భవిష్యత్ పాఠశాల నుంచే మొదలవుతుంది. ఆరోగ్యకరమైన సమాజం కావాలంటే చదువు కావాలన్న సంకల్పాన్ని నెరవేర్చడం అవసరం. ఇందుకోసం ప్రణాళిక అవసరం. వసతి గృహాల్లో వసతులు లేవు. అలాంటి వాటిని నడిపే బదులు గ్రామాల్లోనే తల్లిదండ్రుల వద్ద పిల్లలను అప్పగించి, స్కూళ్లకు పంపడం నేర్పించాలి. స్కూళ్లో పెన్సిల్ మొదలు, పుస్తకాలు బట్టలు, ఫీజులు ఉచితం చేయాలి. కులమతాలకు అతీతంగా చేసి మంచి భోజన వసతులు స్కూళ్లలోనే కల్పించాలి. అప్పుడు పిల్లలు ఇంటినుంచే స్కూళ్లకు వచ్చేందుకు ఇష్టపడతారు. తల్లిదండ్రులు కూడా ఇందుకు ఒప్పుకుంటారు. ఇది పెద్దగా బడ్జెట్‌తో కూడుకున్న పనికాదు. ఇప్పుడు హాస్టళ్లకు పెడుతున్న ఖర్చుతో దీనిని నెరవేర్చవచ్చు. ఇలా చేస్తే వారే రేపటి పౌరులుగా తయారవుతారు. మనం నేర్పిన నడవడిక, మనం తీర్చిదిద్దిన అక్షరాలు వారి జీవిత గమ్యానికి బాటలు వేస్తాయి. పిల్లలు ఎలా ఎదిగాలి, ఫలితాలు రాబట్టేలా ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించాలి. సమాజాభివృద్ధికి ఉపయోగపడే వ్యక్తిత్వ వికాసాన్ని పిల్లలు పుణికి పుచ్చుకునేలా బడిలోనే పునాది వేయాల్సి ఉంటుంది. గత అనుభవాలను మననం చేసుకుంటూ ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ బడి పట్ల సమాజానికి నమ్మకం కలిగేటట్లు కార్యాచరణ సిద్ధం చేస్తే మంచిది. ఇందుకు తల్లిడదండ్రులను, గ్రామంలో పెద్దలను పలకరిస్తే బోలెడు సమాచారం చెబుతారు. ప్రభుత్వ బడి బాగా నడుస్తుందంటే మన సమాజం బాగుపడ్డట్లుగానే భావించాలి. ఎందుకంటే ఇప్పటికీ ఇంకా ప్రభుత్వ బడి పట్ల నమ్మకం కలిగిన తల్లిదండ్రులు ఈ సమాజంలో ఉన్నారు. వాళ్ళ నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులకు నాలుగు అక్షరాలు, నైతిక విలువలు నేర్పే బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాల్సిందే. ఆటంకాలు ఎన్నొచ్చినా ప్రభుత్వం బోధనేతర కార్యక్రమాల చుట్టూ ఉపాధ్యాయులను తిప్పినా.. పిల్లలకు తగు న్యాయం చేయటం కూడా ఉపాధ్యాయుల బాధ్యత. అలాగే పిల్లలకు బోధన చేసే ఉపాధ్యాయులకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఒత్తిడి లేకుండా ఉపాధ్యాయులు బడిలో పిల్లలకు బోధన మాత్రమే చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. పాస్ టార్గెట్లు పెట్టడం వల్ల పిల్లలలో సృజనాత్మకత దెబ్బ తింటుంది. బట్టీయ పద్ధతి వల్ల సృజనాత్మకంగా ఆలోచించటం మరచి భవిష్యత్తు అంతా ఎదుటి వాళ్ళ మీద ఆధారపడటం తప్ప తనంతట తను బతకడం అలవాటు లేని పరిస్థితులలోకి నెట్టివేయ బడతారు. ఇవన్నీ అధిగమించాలంటే ప్రభుత్వ సంకల్పమే ముఖ్యం. నీతి ఆయోగ్ సమావేశంలో చెప్పిన అంశాలను ఆచరణలో పెట్టాలి. అందుకు అనుగుణంగా ముందు రాష్ట్రంలోని పాఠశాలల పరిస్థితులను తెలుసుకుని వాటిని బాగు చేయాలి. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపగలిగేలా పరిస్థితుల్లో మార్పు తీసుకుని రావాలి. అలాగే ప్రైవేట్ స్కూళ్ల ఫీజు దోపిడీని కూడా అరికట్టాలి. లక్షల్లో ఫీజులు కట్టడం కోసం తల్లిదండ్రులు నానా యాతన పడుతున్నారు. ఇది తప్పాలంటే ప్రభుత్వ బడులు బలోపేతం కావాలి. అందుకు సంకల్పం ఉంటే మార్పు సాధ్యమే.

# ఒక్కో వాహనానికి 200 లీటర్లకు మించి అమ్మరాదు

- ముడిచమురు సరఫరాలో అంతరాయం
- పెట్రోల్ బంకులపై ఆంక్షలు విధించిన కేంద్రం




**న్యూఢిల్లీ, జూన్ 13** పశ్చిమాసియా పరిణామాలతో ముడిచమురు రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్ బంకుల నుంచి భారీ మొత్తంలో పెట్రోల్, డీజిల్ కొనుగోలుపై నిషేధం విధించింది. ఈ ఆంక్షలు 90 రోజుల వరకు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. ఒక వాహనానికి రోజుకు 200 లీటర్ల కంటే ఎక్కువ డీజిల్‌ను నింపవద్దని రిటైల్ అవుట్‌లెట్ల యాజమాన్యాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. సాధారణంగా బల్క్ ఇంధన ధరలు, రిటైల్ ధరల్లో చాలా వ్యత్యాసం ఉంటుంది. ముఖ్యంగా డీజిల్ ధర పెట్రోల్ బంకుల్లో లీటర్‌కు రూ. 95.20గా ఉండగా.. బల్క్ ధర రూ.134.50 పలుకుతోంది. దీంతో ఇటీవల కొన్ని పరిశ్రమ వర్గాలకు చెందిన, వాణిజ్య వినియోగదారులు బల్క్ సప్లయ్ చైన్‌ల నుంచి కాకుండా పెట్రోల్ బంకుల నుంచి ఎక్కువ మొత్తంలో ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల కాలంలో కొన్ని బంకుల్లో పెట్రోల్, డీజిల్ విక్రయాలు అసాధారణ స్థాయిలో పెరిగినట్లు అధికారులు గుర్తించారు. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో రిటైల్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీన్ని అరికట్టేందుకు కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ తాజా ఆదేశాలిచ్చింది. పరిశ్రమ, వాణిజ్య అవసరాల కోసం వినియోగదారులు రిటైల్ పెట్రోల్ బంకుల్లో ఇంధనం కొనుగోలు చేయకుండా నిషేధం విధించింది. బల్క్ సప్లయ్ చైన్‌ల నుంచే వారు పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయాలని స్పష్టం చేసింది. అంతేగాక, పెట్రోల్ బంకుల వద్ద ఒక వాహనానికి లేదా ఒక కస్టమర్‌కు రోజుకు 200 లీటర్లకు మించి డీజిల్‌ను విక్రయించొద్దని ఆదేశించింది. ఈ డీజిల్‌ను పునర్‌విక్రయించకూడదని సూచించింది. ఈ ఆదేశాలు తొలుత 90 రోజుల వరకు అమల్లో ఉంటాయని, అవసరమైతే పరిస్థితిని బట్టి పొడిగిస్తామని పెట్రోలియం మంత్రిత్వశాఖ తమ ఉత్తర్వుల్లో వెల్లడించింది.

# హనీట్రాప్‌లో మోసపోయిన మహిళా న్యాయమూర్తి

## పనివాళ్లతో ఫిర్యాదుతో బయటపడ్డ వైనం



**చండీఘడ్, జూన్ 13** హనీట్రాప్‌లో పడి.. ఓ మహిళా న్యాయమూర్తి రూ.లక్షలు పోగొట్టుకున్నారు. అయితే, దీనిపై ఆమె స్వయంగా ఫిర్యాదు చేయకుండా.. తన ఇంట్లో పనిచేసే వాళ్లతో ఫిర్యాదు చేయించడం చర్చనీయాంశమైంది. హరియాణాకు చెందిన ఓ మహిళా న్యాయమూర్తికి గతేడాది నవంబరులో టిండర్ యాప్ ద్వారా అభిమన్యు వశిష్ఠ్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. కొద్దికాలంలోనే వీరి మధ్య బంధం బలపడింది. కొంతకాలం తర్వాత పెట్టుబడి పెడితే అధిక రాబడులు వస్తాయని మహిళా న్యాయమూర్తిని నమ్మించిన అభిమన్యు ఆమెతో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టించాడు. ఈమేరకు అతడికి సంబంధించిన ఖాతాలకు ఆమె రూ.52 లక్షలకు పైగా నగదు బదిలీ చేశారు. ఎన్నాళ్లయినా లాభాలు రాకపోవడంతో.. ఇదంతా మోసమని గ్రహించారు. అయితే, దీనిపై ఆమె స్వయంగా పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. తన ఇంట్లో పనిచేసే సహాయకురాలి పేరు మీద ఎఫ్ఐఆర్ నమోదు చేయించారు. దీనిపై దర్యాప్తు చేసిన అధికారులు నిందితుడిని అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. కింది కోర్టు బెయిల్ నిరాకరించడంతో.. అభిమన్యు సెషన్స్ కోర్టును ఆశ్రయించాడు. ఈ కేసు విచారణ సందర్భంగా లావాదేవీలు సహాయకురాలి బ్యాంకు నుంచి కాకుండా.. న్యాయమూర్తి ఖాతాల నుంచి జరిగాయని అదనపు సెషన్స్ జడ్జి సౌరభ్ ప్రతాప్ సింగ్ గుర్తించారు. అలాగే దర్యాప్తులో కూడా లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. నిందితుడు, న్యాయమూర్తికి సంబంధించిన పూర్తి వాట్సప్ సంభాషణలను, కాల్ రికార్డులు సేకరించలేదని తెలిపారు. దర్యాప్తు అసంపూర్తిగా ఉన్నందున.. కీలకమైన సాక్ష్యాలు ఇంకా సేకరించాల్సి ఉందని పేర్కొంటూ నిందితుడికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించారు. టిండర్ యాప్, వాట్సప్‌లలో ఇరువురి మధ్య జరిగిన పూర్తి సంభాషణలను సేకరించాలని ఈ సందర్భంగా దర్యాప్తు అధికారులను న్యాయస్థానం ఆదేశించింది. నిధుల బదిలీకి వివరాలు.. నిందితుడి ఫోన్‌కి సంబంధించిన ఫోరెన్సిక్ విశ్లేషణను తొందరగా నిర్వహించాలని పేర్కొంది.

# ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ ప్రయాణిస్తున్న రైలుపై రాళ్లు

## ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు



**న్యూఢిల్లీ, జూన్ 13** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్‌ఎస్‌ఎస్ అధినేత మోహన్ భాగవత్ ప్రయాణిస్తున్న రైలుపై రాళ్ల దాడి జరిగింది. ఈ దాడికి సంబంధించి ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. గురువారం రాత్రి మోహన్ భాగవత్ కాన్పూర్ నుంచి దిల్లీకి వెళ్తున్న శతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఫిరోజాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఈ రైలుపై రాళ్లు విసిరారు. దీంతో ఏసీ ఫస్ట్ క్లాస్ కోచ్‌లోని ఓ కిటికీ దెబ్బతింది. భాగవత్ కూడా ఇదే కోచ్‌లో ఉన్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటనలో ఆయనకు ఎలాంటి గాయాలు కాలేదని పోలీసులు ధ్రువీకరించారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలోనే సీసీటీవీ దృశ్యాలను పరిశీలించగా ముగ్గురు వ్యక్తులు కావాలనే రాళ్ల దాడికి పాల్పడినట్లు యూపీ పోలీసులు గుర్తించారు. ఆ ముగ్గురిలో ఇద్దరిని అరెస్టు చేసినట్లు తాజాగా పేర్కొన్నారు. మరో వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

# పాశ్చాత్య దేశాల ద్వంద్వ ప్రమాణాలు

- రష్యాతో చమురు కొనుగోళ్లను సమర్థించిన జైశంకర్
- అమెరికా సుంకాల విధింపులో నైతికత లేదన్న మంత్రి



**న్యూఢిల్లీ,జూన్ 13** పాశ్చాత్య దేశాల ద్వంద్వ ప్రమాణాలపై భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ తాజాగా విమర్శలు గుప్పించారు. రష్యా చమురును కొనుగోలు చేయమని 2022లో అమెరికా భారత్‌ను అభ్యర్థించిందని చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల స్థిరీకరణ దిశగా రష్యా చమురు కొనుగోలు చేయాలని యూఎస్ చెప్పిందని అన్నారు. ఫిన్‌లాండ్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా తమకు స్థిరమైన సరఫరాదారుగా ఉందని కూడా మంత్రి జైశంకర్ తెలిపారు. యూఎస్ మాత్రం పరస్పర విరుద్ధ విధానాలను అవలంబించిందని అన్నారు. యూఎస్ నిర్ణయాలకు నైతిక ప్రాముఖ్యాన్ని ఆపాదించాల్సిన అవసరం లేదని కూడా అభిప్రాయపడ్డారు. అప్పట్లో అమెరికా భారత్‌ను ప్రత్యేకంగా అభ్యర్థించింది. చమురు మార్కెట్ స్థిరత్వం కోసం రష్యా చమురును కొనుగోలు చేయాలని చెప్పింది. ముడి చమురు ధరల లభ్యత, ధరల ఆధారంగా మేము కొనుగోళ్లు చేస్తాము' అని మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. రష్యా విషయంలో భారత్ మరీ ఉదారంగా వ్యవహరిస్తూ ముడి చమురు కొనుగోలు చేస్తోందన్న ఒక విలేకరి ఆరోపణపై మంత్రి ఈ మేరకు స్పందించారు. ఆ సమయంలో మార్కెట్‌లో ముడి చమురులో అధిక భాగం రష్యాకు చెందినదేనని అన్నారు. భారత్‌కు ఎంతోకాలంగా ముడి చమురును సరఫరా చేస్తున్న పశ్చిమాసియా దేశాల క్రూడాయిల్ ను ఐరోపా దేశాలు ఎక్కువగా కొనుగోలు చేసేవని చెప్పారు. ఆ పరిస్థితుల్లో తాము తమ దిశను మార్చుకోవాల్సి వచ్చిందని వివరించారు. రష్యా చమురును కొనుగోలు చేస్తున్నామని మొదట సుంకాలు విధించారు. ఆ తరువాత మళ్లీ వాటిని సడలించారు. కాబట్టి, ఇక్కడ ఏదో గొప్ప సైద్ధాంతిక ప్రాతిపదిక ఉన్నట్లు భావించకూడదు. ఇది నైతికతకు సంబంధించిన అంశంగా పరిగణించడం అనవసరం అని మంత్రి జైశంకర్ తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా రష్యా విషయంలో భారత్ అనుసరిస్తోన్న విధానంపై ఐరోపా దేశాలు చేస్తోన్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. రష్యా చమురు కొంటున్నందుకు తమను ప్రశ్నిస్తోన్న ఆ దేశాలు విక్రయించిన ఆయుధాలతో ప్రత్యర్థులు భారత్‌పై దాడులకు ఉపయోగించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈసందర్భంగా భారత్ దేశ ఇంధన ఎంపికలను ఆయన సమర్థించారు. అంతర్జాతీయ ఇంధన మార్కెట్లను స్థిరీకరించేందుకు అమెరికానే రష్యా చమురు కొనుగోలు చేయమని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైన దగ్గరినుంచి రష్యాతో భారత్ మరీ సానుకూలంగా వ్యవహరిస్తోందని, ఆ దేశ చమురుపై అతిగా ఆధారపడుతోందని ఈ చర్చలో మంత్రికి ప్రశ్న ఎదురైంది. దానికి మంత్రి సూటిగా బదులిచ్చారు. భారతదేశ ప్రత్యర్థులకు ఐరోపా దేశాలు ఆయుధాలు అమ్మిన విషయాన్ని గుర్తుచేసి, స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. భారత్ తయారుచేసిన ఆయుధాలతో ఏ ఐరోపా దేశం పైనా దాడి జరగలేదు. ఐరోపా ఆయుధాల విషయంలో కూడా నేను అలా చెప్పగలిగితే బాగుండేది. ఐరోపా ఆయుధాలు అమ్మింది. వాటిని భారత్‌పై దాడి చేయడానికి ఉపయోగించారు. ఇప్పుడే కాదు.. కొన్నేళ్లుగా అలా జరుగుతోంది. ఐరోపాను ప్రమాదంలో పడేసే పని ఏదీ భారతీయులు చేయలేదని పేర్కొన్నారు. అలాగే రష్యా చమురు విషయంలో భారత విధానంపై మరోసారి స్పష్టత ఇచ్చారు. ఇక్కడ నేను రెండు విషయాలు గమనించాను. మేం ధర, లభ్యత ఆధారంగా చమురు కొనుగోలు చేస్తాం. ఆవిధంగా చూసుకుంటే.. అప్పుడు మార్కెట్లో లభించే చమురులో అధికభాగం రష్యాకు చెందినదే. మరోవైపు మాకు ఎప్పటినుంచో చమురు సరఫరా చేసే పశ్చిమాసియా నుంచి అప్పుడు ఐరోపా చమురు కొనుగోలు చేసింది. ఈ పరిణామాల ఆధారంగానే మేం నిర్ణయాలు తీసుకున్నాం అని మంత్రి జైశంకర్ వెల్లడించారు. ఆంక్షలు, వాణిజ్యం, ఇంధన భద్రత విషయంలో పశ్చిమదేశాల విధానాలలో ఉన్న వైరుధ్యాలను ప్రశ్నించారు. పక్షపాత ధోరణితో వ్యవహరించడాన్ని ఆయన తప్పుపట్టారు. జాతీయ ప్రయోజనాలు, ఇంధన భద్రత, ఆర్థిక అంశాల ఆధారంగానే భారత ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలు ఉంటాయని స్పష్టంచేశారు.

# ఓటీటీలోకి 'వీరభద్రుడు'..

## సూర్య బ్లాక్‌బస్టర్‌కు డిజిటల్ ఎంట్రీ




**హైదరాబాద్, జూన్ 12 :** కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, నటి త్రిష ప్రధాన పాత్రల్లో నటించిన ఫాంటసీ కోర్టు నేపథ్య చిత్రం 'కరుప్పు' ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదలైన ఈ చిత్రం జూన్ 12 నుంచి ప్రముఖ డిజిటల్ వేదికలో ప్రసారమవుతోంది. థియేటర్లలో ఘనవిజయం సాధించిన ఈ సినిమా ఇప్పుడు ఇంటి వద్ద నుంచే ప్రేక్షకులకు అందుబాటులోకి వచ్చింది. కొంతకాలంగా భారీ విజయానికి ఎదురుచూస్తున్న సూర్యకు ఈ చిత్రం గొప్ప ఊరటనిచ్చింది. విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకుల ఆదరణ పొందిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సూర్య కెరీర్‌లో అత్యధిక కలెక్షన్లు రాబట్టిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. బలమైన కథ, వినూత్న కథనం, భావోద్వేగాలతో కూడిన సన్నివేశాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాధారణంగా భారీ విజయాలు సాధించిన చిత్రాలు రెండు నెలల వరకు థియేటర్లలో కొనసాగిన తర్వాతే డిజిటల్ వేదికల్లోకి వస్తుంటాయి. అయితే 'వీరభద్రుడు' చిత్రం మాత్రం కేవలం నాలుగు వారాల్లోనే ఓటీటీ విడుదలకు రావడం సినీ వర్గాల్లో చర్చకు దారితీసింది. సినిమా డిజిటల్ హక్కులను ముందుగానే భారీ మొత్తానికి విక్రయించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. థియేటర్లలో క్రేజ్ కొనసాగుతున్న సమయంలోనే ఓటీటీలో విడుదల చేయడం ద్వారా మరింత మంది ప్రేక్షకులకు చేరువ కావచ్చని భావించినట్లు సమాచారం. ఈ చిత్రానికి దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించారు. న్యాయ వ్యవస్థలోని అవినీతి, అధికార దుర్వినియోగం, సామాజిక సమస్యలను ఫాంటసీ కథాంశంతో మేళవిస్తూ ఆయన రూపొందించిన కథ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అవినీతి న్యాయవాది బేబీ కన్నన్‌కు ఎదురుగా గ్రామదేవత కరుప్పుసామి మానవ రూపంలో ప్రత్యక్షమై న్యాయం కోసం పోరాడే కథాంశం చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పురాణ గాథలు, ఆధునిక న్యాయ వ్యవస్థ, సామాజిక సందేశం, రాజకీయ కోణాలు, భావోద్వేగాలు అన్నింటినీ సమపాళ్లలో మిళితం చేస్తూ రూపొందించిన ఈ చిత్రం ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ముఖ్యంగా సూర్య నటన, త్రిష పాత్ర రూపకల్పన, అత్యాధునిక దృశ్య ప్రభావాలు సినిమాకు అదనపు బలంగా నిలిచాయి. థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమైన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలోనూ అదే స్థాయిలో ఆదరణ పొందుతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.



## 'జైలర్ 2'లో హృతిక్ కామియో?

చెన్నై, జూన్ 12 :
సూపర్‌స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న భారీ పాన్-ఇండియా యాక్షన్ చిత్రం 'జైలర్ 2'పై మరో ఆసక్తికర ప్రచారం సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ రూపొందిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు షారుఖ్ ఖాన్ అతిథి పాత్ర పోషించనున్నారనే ప్రచారం జరిగినప్పటికీ, తాజా సమాచారం ప్రకారం హృతిక్ రోషన్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అయితే చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ వార్త నిజమైతే రజనీకాంత్, హృతిక్ రోషన్ దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత మళ్లీ ఒకే తెరపై కనిపించనున్నారనే ఆసక్తి నెలకొంది. గతంలో 1986లో విడుదలైన 'భగవాన్ దాదా' చిత్రంలో వీరిద్దరూ కలిసి నటించారు. ఆ తర్వాత మళ్లీ ఈ కలయిక జరగలేదు. సినీ వర్గాల సమాచారం ప్రకారం హృతిక్‌కు సంబంధించిన కీలక సన్నివేశాలను జూన్ 22, 23 తేదీల్లో చెన్నైలో ప్రత్యేకంగా నిర్మించిన సెట్స్‌లో చిత్రీకరించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ వార్తతోనే 'జైలర్ 2'పై ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలు మరింత పెరిగాయి. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ భారీ వ్యయంతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్, ఎస్.జె.సూర్య, రమ్యకృష్ణ, మిర్నా మీనన్, యోగి బాబు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, తొలి భాగం సాధించిన భారీ విజయాన్ని మించి రెండో భాగాన్ని రూపొందించేందుకు చిత్రబృందం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. యాక్షన్, భావోద్వేగాలు, స్టార్ కాస్ట్ కలయికతో తెరకెక్కుతున్న ఈ చిత్రం ఈ ఏడాది చివర్లో ప్రపంచవ్యాప్తంగా విడుదలయ్యే అవకాశముంది. అయితే హృతిక్ రోషన్ ప్రత్యేక పాత్రకు సంబంధించి అధికారిక ప్రకటన వచ్చే వరకు ఈ వార్తలను ప్రచారంగానే పరిగణించాలని సినీ విశ్లేషకులు సూచిస్తున్నారు. ప్రస్తుతం 'జైలర్ 2'కు సంబంధించిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## 'పెద్ది'లో జాన్వీ పాత్రపై చర్చ..

### పారితోషికం కూడా హాట్ టాపిక్

**హైదరాబాద్, జూన్ 12 :** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన 'పెద్ది' చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. గ్రామీణ క్రీడల నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో రామ్ చరణ్ నటనకు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయి. అయితే సినిమా విజయంతో పాటు హీరోయిన్ జాన్వీ కపూర్ పోషించిన పాత్రపై సినీ వర్గాల్లో, సోషల్ మీడియాలో విస్తృత చర్చ సాగుతోంది. సినిమా కథ మొత్తం ప్రధానంగా హీరో పాత్ర చుట్టూనే తిరగడంతో జాన్వీ పాత్రకు ఆశించిన స్థాయిలో ప్రాధాన్యం దక్కలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పాత్రకు తగిన భావోద్వేగ బలం లేకపోవడం, కథా ప్రవాహంలో ఆమె పాత్ర ప్రభావం తక్కువగా కనిపించడం వంటి అంశాలపై ప్రేక్షకులు స్పందిస్తున్నారు. కొందరు విశ్లేషకులు అయితే ఆ పాత్రను కేవలం వాణిజ్య అవసరాల కోసమే చేర్చినట్టుగా అనిపించిందని వ్యాఖ్యానిస్తున్నారు. సినిమా విడుదల అనంతరం జరిగిన ప్రచార కార్యక్రమాల్లో కూడా జాన్వీ పెద్దగా కనిపించకపోవడం చర్చకు దారితీసింది. దీంతో ఆమె పాత్రకు వచ్చిన స్పందన కారణంగానే ప్రమోషన్లకు దూరంగా ఉందా అనే ఊహాగానాలు సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక స్పందన వెలువడలేదు. ఇదిలా ఉండగా, 'పెద్ది' చిత్రం కోసం జాన్వీ కపూర్ సుమారు రూ.8 కోట్ల పారితోషికం అందుకుందనే వార్తలు సినీ పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారాయి. గతంలో నటించిన 'దేవర' చిత్రంతో పోలిస్తే ఆమె రెమ్యునరేషన్ గణనీయంగా పెరిగినట్లు ప్రచారం జరుగుతోంది. పాత్రకు వచ్చిన స్పందనతో పోలిస్తే ఈ మొత్తం అధికమనే అభిప్రాయాలు కొందరు వ్యక్తం చేస్తుండగా, స్టార్ ఇమేజ్, మార్కెట్ విలువ ఆధారంగానే పారితోషికాలు నిర్ణయిస్తారని అభిమానులు చెబుతున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో వరుసగా భారీ చిత్రాల్లో అవకాశాలు దక్కించుకున్నప్పటికీ, నటిగా జాన్వీ ఇప్పటికీ తన ప్రత్యేక ముద్ర వేయలేకపోయిందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆమె చేతిలో కొత్త తెలుగు ప్రాజెక్టులు లేవన్న వార్తల నేపథ్యంలో టాలీవుడ్‌లో ఆమె భవిష్యత్ ప్రయాణంపై కూడా ఆసక్తికర చర్చ సాగుతోంది.





## 'ఓజీ 2'పై మళ్లీ జోష్.. అభిమానుల్లో కొత్త ఆశలు

**హైదరాబాద్, జూన్ 12 :** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఓజీ' భారీ విజయాన్ని అందుకున్న తర్వాత దాని సీక్వెల్‌పై మరోసారి ఆసక్తికర చర్చ మొదలైంది. గ్యాంగ్‌స్టర్ నేపథ్యంతో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి పవన్ కెరీర్‌లో మరో ఘన విజయంగా నిలిచింది. సినిమా విడుదల సమయంలోనే దర్శకుడు సుజీత్ 'ఓజీ 2'ను ప్రకటించడంతో అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే పవన్ కళ్యాణ్ రాజకీయ బాధ్యతలు, దర్శకుడు సుజీత్ ఇతర ప్రాజెక్టులతో బిజీగా ఉండటంతో రెండో భాగం ఎప్పుడు ప్రారంభమవుతుందన్న సందేహాలు నెలకొన్నాయి. తాజాగా పవన్ కళ్యాణ్‌కు చెందిన నిర్మాణ సంస్థ చేసిన సోషల్ మీడియా పోస్టు ఈ ప్రాజెక్ట్‌పై మళ్లీ ఆశలు రేకెత్తించింది. "మాట ఇచ్చినట్లే ఆయన చేస్తారు. సమయం ఎప్పుడనేది ఆయనే చెబుతారు. సుజీత్ విదేశాల నుంచి తిరిగి వచ్చిన తర్వాత దీనిపై చర్చిద్దాం" అంటూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం అభిమానుల్లో చర్చనీయాంశంగా మారాయి. దీంతో 'ఓజీ 2' ప్రాజెక్ట్ నిలిచిపోలేదని, సరైన సమయంలో అధికారికంగా ముందుకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం దర్శకుడు సుజీత్ హీరో నానితో కొత్త చిత్రాన్ని రూపొందించేందుకు సిద్ధమవుతున్నప్పటికీ, ఆ ప్రాజెక్ట్ పూర్తైన తర్వాత 'ఓజీ 2'పై దృష్టి సారించే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు పవన్ కళ్యాణ్ కూడా రాజకీయ కార్యక్రమాలకు అనుగుణంగా సినిమా కోసం సమయం కేటాయించవచ్చని టాలీవుడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 'ఓజీ' చిత్రంలో పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీర అనే శక్తివంతమైన గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. జపాన్ నుంచి ముంబైకి వచ్చి అండర్‌వరల్డ్‌ను శాసించే స్థాయికి ఎదిగిన అతని ప్రయాణం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కథ చివర్లో జపాన్‌లోని అతని గత జీవితం గురించి కొన్ని సూచనలు ఇవ్వడం ద్వారా దర్శకుడు సీక్వెల్‌కు బలమైన పునాది వేశాడు. అయితే 'ఓజీ 2' సాధారణ సీక్వెల్ కాకుండా ప్రీక్వెల్‌గా రూపొందే అవకాశాలు ఉన్నాయని గతంలో దర్శకుడు సుజీత్ సంకేతాలు ఇచ్చాడు. 'ఓజీ' విశ్వాన్ని విస్తరించేందుకు రూపొందించిన ప్రత్యేక పుస్తకంలోని కథాంశాలను ఆధారంగా తీసుకుని కొత్త కథను తెరకెక్కించే ఆలోచన ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా జపాన్ నేపథ్యంలోని సంఘటనలు, ఓజాస్ గంభీర కుటుంబ చరిత్ర, అతని తండ్రి మరణం వెనుక ఉన్న శత్రువులపై ప్రతీకారం వంటి అంశాలు కథలో కీలకంగా ఉండవచ్చని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో 'ఓజీ 2'పై అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పవన్ కళ్యాణ్ స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ పాత్రను మరోసారి తెరపై చూడాలన్న ఉత్సాహం అభిమానుల్లో ఇప్పటికే కనిపిస్తోంది. 'ఓజీ' సృష్టించిన ప్రభంజనాన్ని దృష్టిలో ఉంచుకుంటే, రెండో భాగంపై

## ప్రయోగాత్మక 'సింగ్ గీతం'.. అందరికీ కాదు!

హైదరాబాద్, జూన్ 12 :
94 ఏళ్ల వయసులోనూ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు మరో వినూత్న ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఫాంటసీ, కామెడీ, సంగీతం కలగలిపిన 'సింగ్ గీతం' చిత్రాన్ని ఆయన తెరకెక్కించగా, వైజయంతి మూవీస్, స్వప్న సినిమాస్ సంస్థలు నిర్మించాయి. మాటల్లేకుండా 'పుష్పక విమానం' వంటి క్లాసిక్ అందించిన సింగీతం.. ఈసారి "మాటలే పాటలైతే?" అనే విభిన్న కాన్సెప్ట్‌తో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే ప్రయత్నం చేశారు. కథ విషయానికి వస్తే.. జైలు నుంచి విడుదలైన ప్రతాప్ తన తండ్రి ఆస్తి కోసం కుబేరపురం అనే రహస్య గ్రామానికి వెళ్తాడు. అక్కడ గౌరీ అనే యువతిని, మైనింగ్ వ్యాపారవేత్త రేణును కలుస్తాడు. గ్రామంలో ఉన్న ఏకైక భారీ వృక్షాన్ని కూల్చివేయడంతో కథ కీలక మలుపు తిరుగుతుంది. ప్రకృతిని నాశనం చేసిన మనుషులపై ఆవేదన చెందిన గౌరీ కుబేరుడిని ప్రశ్నించగా, గ్రామ ప్రజలందరికీ విచిత్రమైన శాపం పడుతుంది. వారు మాట్లాడే ప్రతి మాట పాటగా మారిపోతుంది. అబద్ధాలు చెప్పలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఆ తర్వాత జరిగిన పరిణామాలే చిత్ర ప్రధాన కథ. సినిమా ప్రధాన బలం దాని వినూత్న ఆలోచన. మాటలను పాటల రూపంలో వినిపిస్తూ కథను నడిపించడం సులభమైన విషయం కాదు. సింగీతం ఆ సవాల్‌ను స్వీకరించి తెరపై కొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించారు. పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి విలువ, మానవ స్వార్థం వంటి అంశాలను ప్రతీకాత్మకంగా చూపించారు. కమర్షియల్ ఫార్ములాలకు దూరంగా, పూర్తిగా భావోద్వేగాలు మరియు సందేశం ఆధారంగా సినిమా సాగుతుంది. సాంకేతిక విభాగంలో సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ చేసిన కృషి ప్రత్యేకంగా నిలుస్తుంది. ప్రతి సంభాషణను సంగీతబద్ధం చేయడం పెద్ద సవాలే అయినా, ఆయన తన అనుభవంతో సినిమాకు ప్రత్యేకమైన శ్రావ్యతను అందించారు. అయితే కొందరు నటీనటుల గానశైలి ప్రేక్షకులకు కొంత అసౌకర్యంగా అనిపించే అవకాశం ఉంది. ఛాయాగ్రహణం, కళాదర్శకత్వం కూడా సినిమాకు మంచి బలంగా నిలిచాయి. గ్రామ వాతావరణాన్ని, ఫాంటసీ ప్రపంచాన్ని తెరపై అందంగా ఆవిష్కరించారు. నటీనటులందరూ తమ పాత్రల పరిధిలో చక్కటి నటన కనబరిచారు. ముఖ్యంగా కొత్తగా పరిచయమైన నటీనటులు పాత్రల్లో సహజత్వాన్ని ప్రదర్శించారు. అయితే కథనం కొన్నిచోట్ల నెమ్మదిగా సాగడం, ఎడిటింగ్ మరింత కుదిస్తే బాగుండేదనే భావన కలుగుతుంది. మొత్తంగా చూస్తే 'సింగ్ గీతం' సాధారణ ప్రేక్షకుల కోసం రూపొందిన సినిమా కాదు. కొత్త ఆలోచనలు, ప్రయోగాత్మక కథలు, సందేశాత్మక చిత్రాలను ఇష్టపడే వారికి ఇది ఆసక్తికర అనుభూతిని అందిస్తుంది. అయితే పూర్తిగా కమర్షియల్ అంశాలు, మాస్ వినోదం ఆశించే ప్రేక్షకులకు ఈ చిత్రం అంతగా నచ్చకపోవచ్చు. రేటింగ్: 2.5/5




## యవ్వన రహస్యం చెప్పిన త్రిష



**చెన్నై, జూన్ 12 :** దక్షిణాది సినీ పరిశ్రమలో రెండు దశాబ్దాలకుపైగా విజయవంతమైన ప్రయాణం కొనసాగిస్తున్న స్టార్ నటి త్రిష కృష్ణన్ గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం, కెరీర్, ఇష్టాలు, అలవాట్లు, ఫిట్‌నెస్ రహస్యాల గురించి అనేక ఆసక్తికర విషయాలను వెల్లడించారు. నటిగా ఉండటంలో అత్యుత్తమ విషయం ప్రేక్షకుల ప్రేమ, అభిమానమని చెప్పిన ఆమె.. తన గురించి నిజం కాని కథనాలు ప్రచారంలోకి రావడం మాత్రం బాధ కలిగిస్తుందని తెలిపారు. తనకు పుస్తకాలు చదవడం అంటే ఎంతో ఇష్టమని, ప్రయాణాల్లో కూడా పుస్తకం తప్పనిసరిగా వెంట తీసుకెళ్తానని చెప్పారు. జీవితంలో ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకాలుగా 'తన ఫెరారీని అమ్ముకున్న సన్యాసి', 'రసవాది', 'డ్రాగన్ పచ్చబొట్టు ఉన్న యువతి' పుస్తకాలను సూచించారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందిన ఓ ప్రముఖ కల్పిత కథా ధారావాహికలోని ఖలీసీ పాత్ర తనకు ఎంతో ఇష్టమని, అవకాశం వస్తే అలాంటి పాత్రలో నటించాలని ఉందన్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S) Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavani1@gmail.com